



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 314 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 20 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE :314 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 20 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# 2019 ఎన్నికల ముందు నేను మోసపోయాను

- తిరుపతిలో సీఎం చంద్రబాబు పర్యటన
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి హాజరు
- పరిసరాలే కాదు... సమాజం కూడా క్లీన్ గా ఉండాలని వెల్లడి
- ఇంట్లో చెత్తను ఊడ్చినట్టే రాజకీయ నేరస్తులను కూడా ఊడ్చిపారేయాలని పిలుపు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు తిరుపతిలో పర్యటించారు. నగరంలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు. పరిసరాలే కాకుండా సమాజం కూడా క్లీన్ గా ఉండాలన్నారు. "రాజకీయాలు కలుషితమయ్యాయి. నేర చరిత్ర ఉన్నవారు రాజకీయాల్లోకి వచ్చారు. ప్రజల ఆస్తులను కబ్జా చేస్తున్నారు. మీ ఇంట్లో చెత్తను ఊడ్చేసినట్లుగానే రాజకీయాల్లో ఉన్న మలినాన్ని కూడా క్లీన్ చేయాలి. నేర రాజకీయాలు మనకు అవసరమా? వాటిని అడ్డుకోలేమా? ప్రజలు ఆలోచన చేయాలి. 2019 ఎన్నికలకు ముందు నేను మోసపోయాను. సాక్షి అని ఒక పత్రిక పెట్టారు. దాంతో చేసేవన్నీ వెధవ పనులే. పేరు మాత్రం సాక్షి. బాబాయ్ గుండెపోటుతో చనిపోయాడని సాక్షిలో వేశారు. సాయంత్రానికి గొడ్డలిపోటు అని డ్రామాలాడారు. చివరకు నారాసుర చరిత్ర అని నా చేతిలో కత్తి పెట్టి పత్రికలో రాశారు. ప్రజలు అయ్యో పాపం అనుకున్నారు. మళ్లీ మళ్లీ మోసం చేస్తే మనం మోసపోవాలా?" అని సీఎం ప్రశ్నించారు.

**చిత్తూరులో పులివెందుల రాజకీయం**

ఇటీవల బంగారుపాళ్యం రైతుల దగ్గరకు వచ్చి హడావుడి చేశాడు. మన ప్రభుత్వం రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో టన్ను మామిడికి టన్నుకు రూ.12 వేలు ఇచ్చేలా చేసింది. ప్రభుత్వం తరపున రూ.4 వేలు, కొనుగోలుదారులు రూ.8 వేలు చెల్లించే ఏర్పాట్లు చేశాం. రైతుల పరామర్శకు వచ్చి రోడ్లపై మామిడి పండ్లు పోసి పులివెందుల రాజకీయం చేశాడు. హత్యా రాజకీయాలు నా జీవితంలో లేవు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడాలని, ప్రజలకు భద్రతకు కల్పించాలని భావించాను. హింసా రాజకీయాలు నా దగ్గర కుదరవు. గత ఐదేళ్లలో ప్రజలకు స్వేచ్ఛ లేదు. ఎన్డీఏ వచ్చాక ప్రజలు సంతోషంగా ఉన్నారు.

**ప్రాజెక్టులు పూర్తిచేసి రుణం తీర్చుంటా**

రాయలసీమకు నీళ్లు తెచ్చింది టీడీపీనే. హంద్రీనీవా, నగరి, గాలేరు, తెలుగుగంగ ప్రారంభించింది

వివరాలు 2లో..



## ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసీఏఐ

- 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ లక్ష్యమన్న మంత్రి
- ఏపీ ఆర్థికాభివృద్ధిలో సీఏలు భాగస్వామ్యం కావాలన్న లోకేశ్
- జనవరిలో అమరావతికి క్వాంటమ్ కంప్యూటర్ వస్తోందని వెల్లడి
- ఐసీఏఐ 'స్ఫూర్తి' మెగా కాన్ఫరెన్స్ లో మంత్రి లోకేశ్ ప్రసంగం

ది ఇన్ స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ICAI) అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిది. ఐసీఏఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ నవ్యోత్సాహంతో ఉంది. ఇది భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్ గా ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసీఏఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన 'స్ఫూర్తి' పేరుతో నిర్వహించిన మెగా సీఏ విద్యార్థుల సమావేశానికి

వివరాలు 2లో..

## టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం

- రోజాపై టీడీపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు... తీవ్రస్థాయిలో స్పందించిన జగన్
- నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యల దుమారం
- సోషల్ మీడియాలో స్పందించిన వైసీపీ అధినేత జగన్
- నా సోదరి రోజా అంటూ భారీ ట్వీట్



వైసీపీ నేత, మాజీ మంత్రి రోజాపై నగరి టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టుగా ఆరోపణలు రావడం తెలిసిందే.

వివరాలు 2లో..

## నిజమైన రాయలసీమ ద్రోహి చంద్రబాబు



- హంద్రీనీవాపై చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్న శైలజానాథ్
- హంద్రీనీవాకు చంద్రబాబు రెండుసార్లు శంకుస్థాపన చేశారని ఎద్దేవా
- చంద్రబాబు పాలన మొత్తం గ్రాఫిక్స్ మయమని విమర్శ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ నేత, మాజీ మంత్రి శైలజానాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. హంద్రీనీవా ప్రాజెక్టుపై చంద్రబాబు వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుకు రెండుసార్లు శంకుస్థాపన చేసిన ఘనుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. నిజమైన రాయలసీమ

వివరాలు 2లో..

## ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు

- అనకాపల్లి జిల్లాలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం
- చోడవరం నియోజకవర్గంలో మంత్రి నిమ్మల పర్యటన
- ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలును వివరించిన వైనం



ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అన్ని హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. ముఖ్యంగా, పెంచిన పెన్షన్లను

వివరాలు 2లో..

## మిథున్ రెడ్డి అరెస్ట్... ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలన పరిణామం

- సిట్ ఎదుట విచారణకు హాజరైన మిథున్ రెడ్డి
- దాదాపు 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- అనంతరం అరెస్ట్ చేసిన వైనం
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం





ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు నేడు (జులై 19) అరెస్ట్ చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక, లిక్కర్ స్కాంపై దర్యాప్తు ఆరంభం కాగా, మిథున్ రెడ్డి అరెస్ట్ తో ఈ కేసు కీలక మలుపు

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి పదవిని కొనుక్కున్నారని చెప్పింది కోమటిరెడ్డి సోదరులే

- వారి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్న జగదీశ్ రెడ్డి
- వాళ్లవి అన్నీ బ్లాక్‌మెయిల్ స్టేట్‌మెంట్లేనని విమర్శ
- రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయనని రాజగోపాల్ రెడ్డి గతంలో చెప్పారన్న మాజీ మంత్రి



రేవంత్ రెడ్డి పీసీసీ పదవిని కొనుక్కున్నారని స్వయంగా కోమటిరెడ్డి సోదరులే ఆరోపించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాటలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదని అన్నారు. వారి వ్యాఖ్యలన్నీ బ్లాక్‌మెయిల్ స్టేట్‌మెంట్లేనని ఆయన అభివర్ణించారు. వారు ఒక ప్రకటన చేసి వెంటనే

వివరాలు 2లో..

## టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించినా పాక్ లో ఇక మరణశిక్ష ఉండదు!

- క్రిమినల్ లాస్ బిల్లు సవరణలకు పాక్ పార్లమెంటు ఆమోదం
- టెర్రరిస్టులకు, హైజాకర్లకు ఆశ్రయం ఇస్తే గతంలో మరణశిక్ష
- తాజా బిల్లుతో మరణశిక్ష జీవితఖైదుగా మార్పు

వివరాలు 2లో..



## 300 డ్రోన్లు, 30 క్షిపణులతో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

- దాడిలో అనేక నివాస భవనాలు, ఆసుపత్రులు ధ్వంసమైనట్లు తెలిపిన ఉక్రెయిన్
- భవనాల కింద అనేక మంది ప్రజలు చిక్కుకున్నట్లు వెల్లడి
- దాడుల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపిన ఉక్రెయిన్

వివరాలు 2లో..



## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్



- అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళుతున్నామన్న అమిత్ షా
- మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి వచ్చిందన్న అమిత్ షా
- 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా

2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ శరవేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు. గడిచిన పదేళ్లలో దేశాభివృద్ధి 60 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించినట్లు అమిత్ షా వెల్లడించారు. వాజ్ పేయి హయాంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మోదీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం

వివరాలు 2లో..

## 42 దేశాలు తిరిగొచ్చారు కానీ, ఇంతవరకు మణిపూర్ కు వెళ్లలేదు

### ప్రధాని మోదీపై ఖర్గే ఫైర్



- మణిపూర్ లో కొంతకాలంగా హింస
- గిరిజన సమస్యలు, రాజకీయ అస్థిరత
- సొంత దేశంలో సమస్యలు పరిష్కరించాలని మోదీకి ఖర్గే హితవు

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 42 దేశాలను సందర్శించిన ప్రధాని మోదీ, అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మణిపూర్ రాష్ట్రాన్ని మాత్రం ఇప్పటివరకు సందర్శించలేకపోయారని ఎద్దేవా చేశారు. మణిపూర్‌లో గత కొంతకాలంగా హింసాత్మక సంఘటనలు, గిరిజన సమస్యలు, రాజకీయ అస్థిరతలు కొనసాగుతున్నాయని, అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిపై తగిన శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆరోపించారు. దేశ ప్రధానమంత్రిగా మోదీ సొంత దేశంలోని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కళ్యాణమస్తు.. అస్తు.. మస్తు.. ఇక అంతేనా?

తెలంగాణలో కల్యాణలక్ష్మి పథకానికి ప్రభుత్వం అంపకాలు చేస్తున్నట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లవుతున్నా ఇంత వరకూ కల్యాణ లక్ష్మి మాత్రం అమలు కాలేదు. షాదీ ముబారక్ ను కూడా గ్రౌండ్ చేయలేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారంతో పాటు లక్ష రూపాయల నగదును ఇస్తామని ప్రకటించింది. ఇది తమ గ్యారంటీ అని చెప్పింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన హామీలు అమలు చేస్తున్నా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. దీనికి కారణం నిధుల కొరత అని చెప్పుకోవాల్సి ఉంటుంది.

**పేరును మారుస్తూ...**

అయితే కొన్ని రోజుల క్రితం మాత్రం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కల్యాణ లక్ష్మి పథకం పేరును కల్యాణమస్తుగా మారుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మంత్రి పొన్నం ప్రభాకర్ పేరు మార్పుపై స్పష్టత నిచ్చారు. కల్యాణ మస్తు పథకాన్ని త్వరలోనే అమలు చేయడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఏడాది క్రితం చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లను తమ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుందని మంత్రి పొన్నం తెలిపారు. లక్ష రూపాయల నగదు ఇస్తామని చెప్పారు. తులం బంగారం గురించి కూడా నాడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించలేదు. కనీసం బడుగు, బలహీన , పేద వర్గాలకు కల్యాణమస్తు పథకం అమలు చేస్తారని అందరూ భావించారు.

**పెళ్లిళ్ల సీజన్ వెళ్లిపోతున్నా...**

వరసగా పెళ్లిళ్లు సీజన్లు పూర్తవుతున్నాయి. కానీ కల్యాణమస్తు పథకం మాత్రం ఇంత వరకూ అమలుకు నోచుకోలేదు. కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీ జనాల్లోకి అందులోనూ మహిళల్లోకి బాగా ప్రాచుర్యం పొందింది. మహిళలకు బంగారం అంటే అత్యంత ఇష్టం కావడంతో వారి బలహీనతను చూసి హామీని ఇచ్చారని అప్పట్లో బీఆర్ఎస్ కూడా కాంగ్రెస్ పై విమర్శలు చేసింది. అయితేనేం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిరెండేళ్లు గడుస్తున్నా ఇంత వరకూ కల్యాణమస్తు, షాదీముబారక్ పథకాలను మాత్రం కాంగ్రెస్ సర్కార్ అమలుకు పూనుకోలేదు.

**బంగారం ధర పెరగడంతో...**

మొన్నటి వరకూ పెళ్లిళ్లు జరిగాయి. మళ్లీ పెళ్లిళ్ల సీజన్ ప్రారంభం కానుంది. జులై చివరి నుంచి నవంబరు నెల వరకూ మంచి ముహూర్తాలున్నాయి. దీంతో అనేక మంది ముహూర్తాలు పెట్టుకుని పెళ్లిళ్లకు సిద్ధమయ్యారు. ఎన్ని జంటలు ఒక్కటవుతున్నా ఇచ్చిన ప్రామిస్ మాత్రం అమలు కావడం లేదు. తులం బంగారం ఇవ్వాలంటే ఇప్పుడు సాధ్యమయ్యే పనికాదు. ఎందుకంటే పది గ్రాముల బంగారం ధర దాదాపు లక్ష రూపాయలకు చేరువలో ఉంది. అందుకే ప్రభుత్వం వెనకగడుగు వేస్తుందని అంటున్నారు. తులం బంగారం మాట దేముడెరుగు... కనీసం లక్ష రూపాయలైనా ఇచ్చి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్న డిమాండ్ వినపడుతుంది. మరి రేవంత్ సర్కార్ ఈ పథకానికి ముహూర్తం మాత్రం నిర్ణయించలేదు..

# టీడీపీ దుష్ట సంస్కృతికి ఈ వ్యాఖ్యలు నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

గత కొన్నిరోజులుగా వైసీపీ నేతలు భానుప్రకాశ్ పై నిప్పులు చెరుగుతున్నారు. తాజాగా, వైసీపీ అధినేత జగన్ తొలిసారిగా ఈ వ్యవహారంపై స్పందించారు. రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియాలో భారీ ట్వీట్ చేశారు. "మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయం. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన నా సోదరి రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. నిజం చెప్పాలంటే ఒక మహిళపై అత్యంత హేయంగా ఆరోపణలు చేసి, దుష్ప్రచారం చేసి ఆయన ఉన్నత పదవి పొందారు. అప్పటి నుంచే వ్యక్తిగత దాడులు, స్త్రీలను ద్వేషించే తత్వం తెలుగుదేశం పార్టీకి ఒక బ్రాండ్‌గా మారింది. ధైర్యంగా మాట్లాడే మహిళలను భయపెట్టి వారి నోరు మూయించడానికి నిస్సిగ్గుగా అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడంతో పాటు, విమర్శించడాన్ని ఆ పార్టీ నాయకులు ఒక ఆనవాయతీగా పెట్టుకున్నారు. ఆ కోవలోనే గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది? టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. వారికి ఏ విధంగానూ న్యాయం జరగడం లేదు. ఇకనైనా మాజీ మంత్రి రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాశ్ ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అంటూ జగన్ డిమాండ్ చేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్ హౌస్ ఐసీఏఐ

- మొదటి పేజీ తరువాయి

మంత్రి లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఐసీఏఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందింది. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇది. ఐసీఏఐ ద్వారా 10 లక్షల మందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతియేటా 2 లక్షలమంది పరీక్షలు రాస్తున్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసీఏఐ.

**సీఏ కోర్సు నిబద్ధతతో కూడుకున్న విద్య**

భారతదేశం గర్వించదగిన ఐసీఏఐ కుటుంబ సభ్యులు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. నేను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్ గా సీఏ ప్రాధాన్యత నాకు తెలుసు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధతతో కూడుకున్న విద్య. మా కుటుంబ వ్యాపారాల్లో సీఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సీఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు.

**చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు**

భారతదేశ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఫ్యాక్టరీ గుంటూరు నగరం. ఆశ్చర్యకరంగా గుంటూరు సిటీ వైద్యులు, ఇంజనీర్ల కంటే ఎక్కువగా సీఏలను తయారు చేస్తోంది. డాక్టర్లు, ఇంజనీర్లకంటే సీఏ చదువుతున్న విద్యార్థుల సంఖ్య ఎక్కువ. 10 వేల మంది సీఏ చదువుతున్నారు. అత్యుత్తమ ప్రతిభ, అధిక ఉత్తీర్ణత శాతంతో సమున్నత లక్ష్యాలు కలిగిన చార్డర్డ్ అకౌంటెంట్లు గుంటూరుకే సొంతం. గుంటూరు నుంచి గల్ఫ్, అమెరికా, ఆస్ట్రేలియా వరకు విస్తరించిన తెలుగు సీఏలు భారతదేశం గర్వపడేలా ప్రతిభను చాటుతున్నారు. సీఏ వృత్తిలో ప్రవేశించడం కష్టం, విస్మరించడం అసాధ్యం. వజ్రాన్ని తయారుచ యడం ఎంతకష్టమో సీఏ డిగ్రీ సాధించడం కూడా అంతే కష్టం.

**ఆర్థికాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం**

సీఏ వృత్తి పన్నులు, చట్టం, బ్యాంకింగ్, పెట్టుబడులు, సాంకేతికత, విధానం వంటి రంగాల్లో విస్తరించి ఉంది. ప్రతి బ్యాలెన్స్ షీట్ వెనుక ఒక టాలెంట్ బ్రెయిన్ ఉంటుంది. ఆ బ్రెయిన్ పేరే చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ). వికసిత్ భారత్ లో భాగంగా 2047నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది ప్రధాని మోదీ ఆకాంక్ష. కాగా, అందులో 2.4 ట్రిలియన్ డాలర్లు సాధించాలన్నది ఏపీ లక్ష్యం. ఇది కఠినమైనది అయినప్పటికీ అసాధ్యం కాదు. భారతదేశానికి గర్వకారణంగా నిలిచే భవిష్యత్ ఆర్థిక వృద్ధిలో భాగస్వామి కావడం ఏపీ బాధ్యతగా భావిస్తోంది. దేశ ఆర్థికాభివృద్ధిలో ఏపీ ప్రస్తుత వాటా 4.85 శాతం కాగా, 2047 నాటికి 6.67 శాతంగా ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

**క్వాంటమ్‌తో మారనున్న రూపురేఖలు**

సౌత్ ఆసియాలోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఏపీ రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పు కోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళుతున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ, కడపలో స్టీల్ ప్లాంట్, విశాఖలో ఏఎన్ఎస్ఆర్, సత్వ జీసీసీతో పాటు ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు రాబోతున్నాయి.

**చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందా**

నేను విజనరీ లీడర్ చంద్రబాబు నుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75 ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటీ, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి. టీడీపీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభివృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు ప్రారంభించిన హెరిటేజ్‌ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి సమర్థవంతంగా నడిపిస్తున్నారు.

**సీఏల భాగస్వామ్యంతో అవినీతికి చెక్**

నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టీక్యూ (టెక్ కోషెంట్) కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాం. సీఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సీఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. ఏపీ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సీఏలు భాగస్వాములు కావాలి... అంటూ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఐసీఏఐ వైస్ ప్రెసిడెంట్ డి. ప్రసన్నకుమార్, సదరన్ ఇండియా రీజనల్ కౌన్సిల్ (%మా×=జ%) వైస్ ఛైర్మన్ ముప్పాళ్ల సుబ్బారావు, గుంటూరు బ్రాంచీ ఛైర్మన్ ఎన్. రాజశేఖర్, సదరన్

# 300 డ్రోన్లు, 30 క్షిపణులతో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులు

ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతున్నాయి. కీవ్‌పై 300కు పైగా డ్రోన్లు, 30 క్షిపణులతో రష్యా దాడి చేసినట్లు ఉక్రెయిన్ అధికారులు వెల్లడించారు. ఈ దాడిలో అనేక నివాస భవనాలు, ఆసుపత్రులు, వాహనాలు ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. భవనాల శిథిలాల కింద అనేకమంది ప్రజలు చిక్కుకున్నారని, వారిని బయటకు తీసుకురావడానికి భద్రతా బలగాలు సహాయక చర్యలు చేపడుతున్నాయని తెలిపారు. ఈ దాడుల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఒడెసా నగరంపై 20కి పైగా డ్రోన్లు, పదుల సంఖ్యలో క్షిపణులు ప్రయోగించడంతో ఒకరు ప్రాణాలు కోల్పోయినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారని వెల్లడించారు. భారీ ఆస్తి నష్టం సంభవించిందని, ఈశాన్య సుమీ ప్రాంతంలో కీలకమైన మౌలిక సదుపాయాలు

దెబ్బతిన్నాయని తెలిపారు. యుద్ధం సమయంలో తమకు అండగా ఉంటూ ఆయుధాలను సరఫరా చేస్తున్న మిత్ర పక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉక్రెయిన్‌కు ఆస్ట్రేలియా కూడా ఆయుధ సరఫరా చేస్తోంది. ఇందులో భాగంగా కీవ్‌కు ఎం1ఏ1 అబ్రమ్స్ ట్యాంకులను అందజేసింది. ఇతర సామగ్రిని రాబోయే నెలల్లో పంపించనున్నట్లు ఆస్ట్రేలియా రక్షణ మంత్రి రిచర్డ్ మార్లెస్ పేర్కొన్నారు. కీవ్‌పై మాస్కో అనైతిక, చట్టవిరుద్ధమైన దండయాత్రకు వ్యతిరేకంగా ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు ఆస్ట్రేలియా తెలిపింది.

# టెర్రరిస్టులకు ఆశ్రయం కల్పించినా పాక్ లో ఇక మరణశిక్ష ఉండదు!

పాకిస్థాన్ పార్లమెంటులో క్రిమినల్ లాస్ (అమెండ్‌మెంట్) బిల్లు-2025 ఆమోదం పొందింది. ఈ బిల్లు... టెర్రరిస్టులకు, హైజాకర్లకు ఆశ్రయం ఇవ్వడం, మహిళలకు బహిరంగంగా బట్టలు ఊడదీయడం వంటి నేరాలకు మరణశిక్షను రద్దు చేసి, బదులుగా జీవిత ఖైదును విధించేలా చేస్తుంది. ఈ బిల్లును పాక్ హోం శాఖ సహాయ మంత్రి తలాల్ చౌదరి చట్టసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లు పాకిస్థాన్ పీనల్ కోడ్‌లోని సెక్షన్ 354-ఎ, 402-సి లలో సవరణలు చేస్తుంది. సెక్షన్ 354-ఎ ప్రకారం, ఎవరైనా మహిళపై దాడి చేసి, ఆమె బట్టలు ఊడదీసి, బహిరంగంగా అవమానిస్తే, మరణశిక్ష లేదా జీవిత ఖైదు, జరిమానాతో శిక్షించబడతారు. కానీ, కొత్త బిల్లు ఈ నేరాలకు మరణశిక్షను తొలగించి, జీవిత ఖైదును తప్పనిసరి శిక్షగా విధిస్తుంది. ఈ బిల్లు యూరోపియన్ యూనియన్‌తో జీఎస్‌పీ ప్లస్ వాణిజ్య ఒప్పందంలో భాగంగా అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చేందుకు తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు.

కాగా, ఈ సవరణలకు పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పీటీఐ) పార్లమెంటరీ నాయకుడు సయ్యద్ అలీ జఫర్, బలూచిస్థాన్ అవామీ పార్టీ సెనెటర్ సమీనా ముంతాజ్ జెహ్రీ తదితరులు వ్యతిరేకత వ్యక్తం చేశారు. మహిళలపై ఇటువంటి దాడులు హత్యకు

సమానమైన నేరాలని, వీటికి మరణశిక్షను కొనసాగించాలని వారు వాదించారు. 1982లో జనరల్ జియా ఉల్ హక్ హయాంలో మహిళను బట్టలు ఊడదీయడం వంటి నేరానికి ఏడేళ్ల జైలు శిక్ష నుంచి మరణశిక్షగా మార్చినట్లు సెనెటర్ జఫర్ గుర్తు చేశారు. అయితే, ఈ చట్టాన్ని కొందరు కుటుంబ, ఆస్తి వివాదాల్లో దుర్వినియోగం చేస్తున్నారని, పోలీసులకు లంచాలు ఇచ్చి తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని మంత్రి తలాల్ వెల్లడించారు.

# మిథున్ రెడ్డి అరెస్ట్... ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలన పరిణామం

- మొదటి పేజీ తరువాయి

తిరిగినట్టయింది. ఈ స్కాం వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయన్న దానికి మిథున్ రెడ్డి అరెస్ట్ నిదర్శనమని తెలుస్తోంది. ఎంపీ మిథున్ రెడ్డి ఏపీ లిక్కర్ స్కాంలో ఏ4గా ఉన్నారు. వివాదాస్పద మద్యం పాలసీ రూపకల్పనలో మిథున్ రెడ్డి కీలకపాత్ర పోషించినట్టు సిట్ గుర్తించింది. మిథున్ రెడ్డి ఇవాళ సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. దాదాపు ఆయనను 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు... మరింత సమాచారం సేకరించడం కోసం అరెస్ట్ చేశారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు సిట్ వర్గాలు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాయి.

అంతకుముందు మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించగా, సుప్రీంకోర్టు కూడా తోసిపుచ్చింది. దాంతో ఆయన అరెస్ట్ కు మార్గం సుగమమైంది. కాగా, లిక్కర్ స్కాంలో ఏ1గా రాజ్ కసిరెడ్డి, ఏ2గా వాసుదేవరెడ్డి, ఏ3గా సత్యప్రసాద్ ఉన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఈ కేసులో ఏ5 అని తెలిసిందే. విజయసాయి ఈ కుంభకోణంలో తనను తాను విజిల్ బ్లోయర్ ను అని చెప్పుకుంటున్నప్పటికీ, ఈ కేసులో ఆయన పాత్రపై ఎఫ్ఐఆర్ లో స్పష్టంగా పొందుపరిచినట్టు తెలుస్తోంది.

# 2019 ఎన్నికల ముందు నేను మోసపోయాను

- మొదటి పేజీ తరువాయి

ఎన్టీఆర్ . తెలుగుగంగ ద్వారా తిరుపతికి నీరు అందించాం. తిరుపతిలో గరుడ వారధి నిర్మించి మేమే. వారధిని అలిపిరి వరకూ తీసుకెళితే, ఆ దుర్మార్గులు మధ్యలో ఆపే ప్రయత్నం చేశారు. అవిలాల చెరువు సుందరీకరణను అడ్డుకున్నారు. రూ.3,850 కోట్లతో హంద్రీనీవా పనులు చేసి నీళ్లు విడుదల చేశాను. త్వరలో కుప్పం వరకూ నీరు అందిస్తాం. వెంకన్న చెంతకు హంద్రీనీవా నీరు వస్తుంది. మల్లెమడుగు ప్రాజెక్టు, బాలాజీ రిజర్వాయర్ రావాలి. మూలపేట చెరువు, కల్యాణ డ్యామ్‌కు నీళ్లు తీసుకొస్తాం. సోమశిల , స్వర్ణముఖి లింక్ కెనాల్ తీసుకొచ్చి వాటిని బాలాజీ రిజర్వాయర్‌కు కలుపుతాం. వీటిమధ్యలో వేణుగోపాల సాగర్ వస్తుంది. ఈ ప్రాజెక్టులన్నీ పూర్తిచేసి నేను పుట్టిన చిత్తూరుజిల్లా రుణం తీర్చుకుంటా.

**పేద పిల్లలకు కుటుంబ పెద్దగా ఉంటా**

రాష్ట్రంలో 15 లక్షల నుంచి 20 లక్షల పేదకుటుంబాలను పైకి తీసుకురావాలన్న సంకల్పంతో ముందుకెళుతున్నాం. 2029 నాటికికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ ఆవిష్కృతం కావాలన్నది నా ఆశయం. ఈ పీ4 కార్యక్రమం ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఆ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో పీ4 కార్యక్రమం సాకారమవుతుంది. బంగారం లాంటి పిల్లలకు చేయూతనిస్తే వారిలో విశ్వాసం పెరిగి మరో 10 మందికి సాయం చేసే శక్తి వస్తుంది. పిల్లలకు అవకాశం కల్పించే బాధ్యత నాది... పైకొచ్చే బాధ్యత వారిది. ఇంతకంటే సంతోషం మరొకటి ఉండదు. నిన్ననే 40 మంది పారిశ్రామిక వేత్తలతో సమావేశమయ్యాను. వారు వేల కుటుంబాలను దత్తత తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

# 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు మోదీ సంకల్పించారని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఆర్థిక ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వాణిజ్య నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ కంపెనీలను ఆహ్వానించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

# ఆ డబ్బుతో ఐదు పోలవరం ప్రాజెక్టులు కట్టొచ్చు

- మొదటి పేజీ తరువాయి

ఇంటివద్దకే అందిస్తున్నామని అన్నారు. ఏపీలో ఐదేళ్లలో ఇచ్చే పెన్షన్ సొమ్ముతో ఐదు పోలవరం ప్రాజెక్టులు నిర్మించవచ్చని, ఇచ్చిన హామీ మేరకు ఎక్కడా రాజీపడకుండా పెన్షన్ అందిస్తున్నామని మంత్రి నిమ్మల వివరించారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని విమర్శించారు. "మూడు రాజధానులు అన్నారు... ఒక్క రాజధాని కూడా కట్టలేదు. రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను తరిమేశారు. మద్యం, ఇసుక, మైనింగ్, భూములు... ఇలా అన్నీ కొల్లగొట్టారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ తప్పులన్నీ సరిదిద్దుతూ వస్తోంది" అని నిమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మలతో పాటు ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ, కేఎస్ఎన్ఎస్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి పదవిని కొనుక్కున్నారని చెప్పింది కోమటిరెడ్డి సోదరులే

- మొదటి పేజీ తరువాయి

రాజీ పడతారని ఆయన వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పదవిని కొనుక్కున్నారని చెప్పడమే కాకుండా, ఆయన నాయకత్వంలో పనిచేయబోమని రాజగోపాల్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి వద్దని చెప్పి పార్టీ వీడిన రాజగోపాల్ రెడ్డి తిరిగి అదే పార్టీలో కొనసాగుతున్నారని ఆయన అన్నారు. రాజగోపాల్ రెడ్డి మాటలను నమ్మేవారు అమాయకులే అవుతారని ఆయన పేర్కొన్నారు.

# 42 దేశాలు తిరిగొచ్చారు కానీ, ఇంతవరకు మణిపూర్ కు వెళ్లలేదు

- మొదటి పేజీ తరువాయి

సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని, విదేశీ పర్యటనలపై దృష్టి సారించడం సరికాదని ఖర్గే వ్యాఖ్యానించారు. మణిపూర్ సమస్యలను పరిష్కరించడంలో కేంద్రం విఫలమైందని, రాష్ట్ర ప్రజల ఆవేదనను అర్థం చేసుకోవడానికి మోదీ స్వయంగా రాష్ట్రాన్ని సందర్శించి, స్థానిక నాయకులతో చర్చించాలని ఆయన సూచించారు. మణిపూర్‌లో శాంతి, స్థిరత్వం తీసుకురావడానికి తక్షణ చర్యలు అవసరమని ఖర్గే పేర్కొన్నారు. అంతేకాకుండా, రాజ్యాంగాన్ని మార్చే ఏ ప్రయత్నమైనా దేశ ప్రజల హక్కులను హరించే చర్యగా పరిగణించబడుతుందని ఖర్గే హెచ్చరించారు. భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని, దానిని బలహీనపరిచే ఏ చర్యనైనా కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలని ఖర్గే డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ, దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని ఆయన పునరుద్ఘాటించారు.

# నిజమైన రాయలసీమ ద్రోహి చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ద్రోహి చంద్రబాబు అని అన్నారు.

40 టీఎంసీల హంద్రానీవా ప్రాజెక్టును 5 టీఎంసీలకు కుదించిన ఘనత చంద్రబాబుదేనని విమర్శించారు. వైఎస్ హయాంలో హంద్రీనీవా పనులు యుద్ధ ప్రాతిపదికన జరిగిన విషయాన్ని తెలుసుకోవాలని చెప్పారు. హంద్రీనీవాను చంద్రబాబు ఏటీఎంలా వాడుకున్నారని ఆరోపించారు.

చంద్రబాబు అబద్ధాలు తారాస్థాయికి చేరాయని అన్నారు. రాబోయే రోజుల్లో భారత్ ను, ఐరోపాను తానే కనిపెట్టానని చంద్రబాబు చెప్పినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. చంద్రబాబు పాలన మొత్తం గ్రాఫిక్స్ మయమని అన్నారు.

# సమస్యలను పరిష్కరించే నైపుణ్యతగల యువతను చేద్దాం

**- వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు**



**కడప పెన్ పవర్ జూలై 19 :** సమాజంలోని సమస్యలు పరిష్కారించీమే వినూత్న ఆలోచన శైలిని విద్యార్థులు అందుకునేలా కళాశాలలో తయారు కావాలని ఆ దిశగా మనందరం ప్రయత్నిద్దాం అంటూ యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించారు. డిగ్రీ, బి.ఎడ్., బి.పి.ఎడ్.లా విద్యా సంస్థలకు అఫిలియే షన్ ప్రాసెస్ మొదలు పెట్టె ముందు ఆయా విద్యా సంస్థల యజమానులు, ప్రధానాచార్యులతో శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని శ్రీ అన్నమాచార్య సేనెట్ హాల్లో ఉప కులపతి సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయిస్ బేస్ట్ క్రెడిట్ సిస్టం ద్వారా ఇష్టమైన కోర్సుని ఎంపిక చేసే అవకాశాలు ఉన్న నేటి తరుణంలో విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించే వాటిని డిగ్రీలో అందుబాటులోకి తేవాలన్నారు. జాతీయ విద్యా విధానం- 2020 ద్వారా విద్యలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఉదహరించారు. విద్యా సంస్థల యజమానులు ప్రధానాచార్యులు నిజాయతీతో పనిచేయాలని, మంచి విద్య ను విద్యార్థులకు అందించి మంచి యువతను దేశానికి అందించాలని, జాబ్ సీకర్స్ని కాకుండా జాబ్ ప్రొవైడర్స్ని తయారు చేయాలనీ సూచించారు. కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ ఆచార్య కె.రఘు బాబు పాల్గొన్నారు.


# పెన్ పవర్

వై.ఎస్.ఆర్. కడప

అన్నమయ్య జిల్లా


# స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర



## ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**తిరుపతి, పెన్ పవర్ జూలై,19 :** శనివారం మధ్యాహ్నం స్థానిక బైరాగి పట్టెడ ,పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లోఏర్పాటు చేసిన "స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర" ప్రజావేదిక కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారాచంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి వర్యులతోపాటు జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ,రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె. పట్టాభిరామ్, ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్. ప్రద్యుమ్న, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ .ఎస్. వెంకటేశ్వర్, స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నారపు రెడ్డి మౌర్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ, ఏడవ స్వర్ణాంధ్ర -స్వచ్ఛంధ్ర కార్యక్రమామాన్ని నేడు తిరుపతిలో జరుపుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమం కేవలం పరిశుభ్రతకు సంబంధించినది మాత్రమే కాదని, మన రాష్ట్ర సమగ్ర భవిష్యత్తుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న సుస్థిర సంకల్పమన్నారు. తిరుపతి జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో పటిష్టమైన ప్రణాళికతో, జిపిఎస్ తో అమర్చిన వాహనాలతో శాస్త్రీయంగా చెత్తను సేకరిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 1832 మంది గ్రీన్ అంబాసిడర్ ల ద్వారా చెత్తను సేకరిస్తున్నామన్నారు. వీటిలో 314 పంచాయతీలలో ప్రతిరోజు, మిగిలిన పంచాయతీలలో రెండు రోజులకు ఒకసారి చెత్తను సేకరిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 608 swpcల ద్వారా చెత్త సేకరణ జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం సర్కులర్ ఎకానమీ ద్వారా, వర్మీ కంపోస్టుల ద్వారా సుమారు18 లక్షల రూపాయలు ఆదాయాన్ని పంచాయతీలకు చేకూర్చామన్నారు. పట్టణ ప్రాంతాలలోని లెగసి వేస్ట్ డంప్ లను కూడా ఇన్సిటివ్ మైనింగ్ చేసి పట్టణాలను సుందరీకరణ చేస్తున్నామన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ ను సాధించడానికి మౌలిక వసతులు మాత్రమే సరిపోవని మన ఆలోచన విధానం కూడా మార్చుకోవాలని, సర్కులర్ తరువాయి 5లో..





# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

**- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు పెన్ పవర్ జూలై 19 :** జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చిత్తూరు కలెక్టరేట్ ఆవరణలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు, అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు.. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన-జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ కలెక్టరేట్లోని అన్ని సెక్షన్ల సూపరింటెండెంట్లు, అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# ప్లాస్టిక్ బ్యాగుల తయారీలో వరల్డ్ రికార్డు సాధిస్తాం..

- స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి
- సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ర్యాలీ
- ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల కేంద్రం ప్రారంభం.. ప్రజలకు అవగాహన
- ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసుల నమోదుకు కూడా వెనుకాడం

**అనంతపురం, పెన్ పవర్ జూలై 19 :** ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీలో త్వరలో వరల్డ్ సాధిస్తామని అనంత పురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని పాతవూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్, మెప్మా సిబ్బందితో పాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నగరంలో ర్యాలీ నిర్వహించారు. సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ఓల్డ్ టౌన్ లోని గాంధీ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. అక్కడ ప్లాస్టిక్ రహిత నగరం కోసం తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ వద్ద మెప్మాతో పాటు డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఇక్కడ ప్లాస్టిక్ కవర్లు, స్పూన్లు, ఇతర కప్పుల స్థానంలో ఏ వస్తువులు వినియోగించ వచ్చో అన్నదానిపై అవగాహన కూడా కల్పించారు. ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే 95% ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని, ఇంకా దీనికోసం బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలు పాత చీరాలతో బ్యాగులు తయారు చేస్తున్నారన్నారు. వీటిని ఒక్కసారి మాత్రమే వాడకుండా వాష్ చేసుకుని మళ్లీ మళ్లీ వాడుకోవచ్చని అన్నారు. త్వరలోనే ఈ ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీని పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఇది ఒక వరల్డ్ రికార్డుగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ఇంకా ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజ నేయులు, పద్మశాలి ఫెడరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనర సింహులు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పి ఎల్ ఎన్ మూర్తి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, రంగాచారి, పావురాల శేఖర్, మెప్మా సిబ్బంది, నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కపిలేశ్వర స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు


**తిరుపతి పెన్ పవర్ జూలై 19 :** తిరుపతిలో కపిలేశ్వర స్వామిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శించుకు న్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబుకు ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఇచ్చి స్వామివారి ప్రసాదాలను అందజేశారు.








## ఘనంగా ప్రారంభమైన ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం



**తిరుపతి పెన్ పవర్ జూలై 19 :** తిరుపతి శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో శనివారం శ్రీ ఆండాళ్ అమ్మవారి తిరువడిపురం ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఉత్సవ రోజుల్లో ఉదయం 6 నుండి 6.30 గంటల వరకు శ్రీ ఆండాళ్ అమ్మవారికి తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి రాత్రి 7 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. జూలై 28న శ్రీ ఆండాళ్ అమ్మవారి శాత్తుమొర సందర్భంగా ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహి స్తారు. సాయంత్రం 4 నుండి రాత్రి 8 గంటల వరకు శ్రీ గోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారిని అలిపిరికి ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ ఆస్థానం నిర్వహిస్తారు. ప్రత్యేక పూజల అనంతరం అలిపిరి నుండి రామనగర్ క్వార్టర్స్ లోని గీతా మందిరం, ఆర్ఎస్ మాడ వీధి లోని శ్రీ విఖనసాచార్యుల ఆలయం, శ్రీ చిన్నజీయర్ మఠం మీదుగా ఊరేగింపు తిరిగి ఆలయానికి చేరుకుంటుంది. రాత్రి 8 గంటలకు శ్రీ ఆండాళ్ అమ్మవారి సన్నిధిలో శాత్తుమొర నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వి.ఆర్.శాంతి, ఏఈవో భాస్కర నారాయణ చౌదరి ఇతర అధికారులు పాల్గొన్నారు.




# కాన్వకేషన్ విజయవంతానికి కృషి చేయాలి

**- వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు**

**కడప, పెన్ పవర్ జూలై 19 :** యోగి వేమన విశ్వవిద్యాలయ కాన్వకేషన్ విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు కోరారు. శనివారం సాయంత్రం ఆయన వివిధ విభాగాల డీన్లు, విశ్వ విద్యాలయ విభాగాధిపతులు, సమన్వయకర్తలతో తన ఛాంబర్లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11, 12, 13, 14వ కాన్వకేషన్ కు రాష్ట్ర గవర్నర్ హాజరుకాను నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కమిటీలలో ఉంటూ బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ నాలుగు కాన్వకేషన్లలో గౌరవ డాక్టరేట్లు పొందడానికి అర్హత గల ప్రఖ్యాత వ్యక్తులను గుర్తించాలని సూచించారు. అనంతరం పరీక్షల విభాగంలో పనిచేసే వారితో సమావేశమై విద్యార్థుల సర్టిఫికెట్లలో ఎలాంటి దోషాలు ఉండకుండా రెండుసార్లు పరిశీలించాలని, ఏ ఒక్క విద్యార్థి ఇబ్బంది పడకూడదని తెలిపారు. సమావేశంలో కుల సచివులు ఆచార్య పి.పద్మ , ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి శ్రీనివాస్, విశ్వవిద్యాలయ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ కె.ఎస్.వి.కృష్ణారావు, డీన్లు, విశ్వ విద్యాలయ విభాగాధిపతులు పాల్గొన్నారు.





## కేజీబీవీలలో ప్రిన్సిపాల్‌తో సమగ్ర శిక్ష సమావేశం



**చిత్తూరు, పెన్ పవర్ జూలై, 19 :** చిత్తూరు 8 కె.జి.బి.వి లలో ప్రిన్సిపాల్స్‌తో సమగ్ర శిక్ష కార్యలయం నందు సమీక్షా సమావేశము జరిగినది. ఈ సమావేశంలో అడ్మిషన్స్, విజయపథం కార్యక్రమం, విద్యాశక్తి రెమిడియల్ తరగతులు, కాలనిర్ణయ పట్టిక, సివిల్ వర్క్స్, కిట్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్, గ్రీన్ పాస్ పోర్ట్స్, రికార్డ్స్ maintenance అను అంశాల పై జిల్లా అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్, సమగ్ర శిక్ష, చిత్తూరు వారు రివ్యూ నిర్వహించారు. ప్రతి తరగతిలో పరీక్షల్లో మొదటి, రెండు, ముడవ ర్యాంకు వచ్చిన వారి ఫోటోను ఆ తరగతి లో అంటించవలేను. ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ తరగతులలో 100 శాతం ఉతిర్ణత సాదించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీ యం. వెంకటరమణ, జీసీడీఓ మరియు కేజీబీవి ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## వైవీయూలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**కడప పెన్ పవర్ జులై 19 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ (ఎస్ఏఎస్ఏ) "గా అన్ని ప్రాంగణాలను శుభ్రంగా ఉంచడంలో భాగంగా విశ్వవిద్యాలయంలోని అన్ని శాఖల విద్యార్థులు ,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఏఎస్ ఏనోడల్ ఆఫీసర్ డాక్టర్ కె.లలిత, ఎన్ఎస్ఎస్ విశ్వవిద్యాలయ సమన్వయ కర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ దఫా "స్వచ్ఛ ఆంధ్ర కార్యకలాపాలు" (ప్లాస్టిక్ కాలుష్యాన్ని లేకుండా చేయడం) థీమ్‌గా నిర్ణయించిందని తెలిపారు. విశ్వవిద్యాలయ పరిసరాలతో పాటు, మీరు ఉంటున్న గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మేనేజ్మెంట్ కామర్స్ విభాగ డీన్ ప్రొఫెసర్ వై.సుబ్బరాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓలు డాక్టర్ కే.శ్రీనివాసరావు, డాక్టర్ సునీత, డాక్టర్ వర ప్రభాకర్, విశ్వవిద్యాలయ పబ్లిక్ రిలేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పి.సరిత, వాలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

### శ్రీ కోదండరామస్వామివారి పవిత్రోత్సవాలకు
## శాస్త్రోక్తంగా అంకురార్పణ



**తిరుపతి పెన్ పవర్ జులై 19 :** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో జూలై 20 నుండి 22వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా సాయంత్రం 6 గంటల నుండి సేనాధిపతి ఉత్సవం, మేధిని పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ ఘట్టాలు నిర్వహించారు. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల్లో భాగంగా జూలై 20వ తేదీ యాగశాలలో పవిత్ర ప్రతిష్ఠ, శయనాధివాసం, జూలై 21న పవిత్ర సమర్పణ, యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. జూలై 22న యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతితో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

### భారత ప్రభుత్వం అమలు చేసే
## సంక్షేమ కార్యక్రమాలను వివరించాలి
### జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి



**నంద్యాల, పెన్ పవర్ జూలై 19 :** జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులకు క్లుప్తంగా వివరించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తమ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ జి రాజకుమారి ఎన్ ఎల్ ఎం టీం సభ్యులు మరియు జిల్లా అధికారులతో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ... ఈనెల 19 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని నంద్యాల, ఉయ్యాలవాడ, జూపాడుబంగ్లా, ఈ 3, మండలాలకు సంబంధించిన 8, పంచాయతీలలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. వీరికి మన జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి వంటి విషయాలను క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించాలన్నారు. ఇందులో ముఖ్యంగా వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్, హౌసింగ్, గ్రామపంచాయతీలలో అమలు చేసే డిజిటల్ పంచాయతీలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, డిఆర్ డిఎ అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించిన పనులను అధికారులందరూ సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకొని వారికి చూపించాలన్నారు. ఇందులో బెస్ట్ ప్రాక్టీస్ ఏమైనా ఉన్నట్లయితే అందుకు సంబంధించిన వీడియోలు, సమాచారాన్ని వారికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కుప్పం నియోజకవర్గానికి 35 మోడల్ స్కూల్స్
## – జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**చిత్తూరు పెన్ పవర్ జూలై 20 :** కుప్పం నియోజకవర్గంలో పరిధిలో 35 మోడల్ స్కూల్స్ నిర్మాణ పనులు ప్రారంభించి 100 రోజులలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ ఆదేశించారు. శనివారం, కలెక్టరేట్లోని తన ఛాంబర్ నందు కుప్పం నియోజకవర్గానికి కి మంజూరైన మోడల్ స్కూల్స్ నిర్మాణ పనుల పురోగతిపై సమగ్ర శిక్ష ఏపీసి, స్పెషల్ ఆఫీసర్లు మరియు ఎంఈఓ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ౦౦ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం పరిధిలోని 35 ప్రాథమిక పాఠశాలలను మోడల్ స్కూల్స్ గా అప్గ్రేడ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నిర్మాణ పనులకు సంబంధించి కుప్పం మండలానికి సంబంధించి 10 పాఠశాలలను సమగ్ర శిక్ష ఏపీసి, శాంతిపురం మండలంలోని 8 మరియు గుడిపల్లి మండలానికి సంబంధించి 7 పాఠశాలలను ఏపీఈడబ్ల్యుఐడీసీ మరియు రామకుప్పం మండలానికి సంబంధించి 10 పాఠశాలల పనులను పంచాయతీరాజ్ ఎస్ ఈ పర్యవేక్షించాలన్నారు ప్రతి పాఠశాలలో ఐదు తరగతి గదులు, ఐదు మంది ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిర్మాణం పనులకు రూ.10.36 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, పనులను ప్రారంభించి 100 రోజుల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. 35 పాఠశాలలకు కలిపి ఆరో ప్లాంట్, పాఠశాలకు సంబంధించిన తలుపులు, డెస్క్ లు వంటి సామాగ్రి కొనుగోలుకు కడ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపిసిలు చర్యలు చేపట్టాలని తెలిపారు. మంజూరైన ప్రతి మోడల్ స్కూల్ నిర్మాణం పనులు ప్రారంభించి నిర్దేశ కాలం లోపల పూర్తి చేయాలని, 11 కాంపోనెంట్ సంబంధించి నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు.

మంజూరైన నిర్మాణ పనుల వివరాలు, పనుల పురోగతి, నిర్మాణాలకు చేసిన ఖర్చుల వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని సమగ్ర శిక్ష ఏపీసీని ఆదేశించారు. మండలాలలో నిర్మాణాలు చేపట్టిన మోడల్ స్కూల్స్ ను ఆయా మండలాల ఎంఈఓ లు పరిశీలించి పనులను వేగవంతం చేయాలని నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్స్ కొనడానికి టెండర్స్ పిలవాలని తెలిపారు. నిర్మాణం పనుల్లో ప్రతి 25 శాతం పనులు పూర్తయిన వెంటనే పనులకు సంబంధించి ఎంబుక్కులను తయారుచేసి సమగ్ర శిక్ష ఏపీసీకి పంపాలని సూచించారు. అప్లోడ్ అయిన ప్రతి బిల్లుకు నగదు చెల్లించేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు కడా పిడి వికాస్ మర్మిత్, డీఈఓ వరలక్ష్మి, పిఓ ఎస్ఎస్ఏ మద్దిపట్ల వెంకటరమణ, ఈఈ ఎస్ఎస్ఏ మధుసూదన్ రావు, ఏపీ ఈడబ్ల్యుఐడీసీ మరియు పిఆర్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ విభాగాలు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో "స్కిల్ ఇంటర్నేషనల్-జర్మన్ భాషా శిక్షణ
## ఉద్యోగ అవకాశాల ప్రోగ్రాం" ప్రారంభం







**అనంతపురం, పెన్ పవర్ జూలై 19 :** అనంతపురం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో "స్కిల్ ఇంటర్నేషనల్–జర్మన్ భాషా శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాల ప్రోగ్రాం" ప్రారంభం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (APSSDC) ఆధ్వర్యంలో OMCAP మరియు 2COMS సంయుక్తంగా నిర్వహిస్తున్న "స్కిల్ ఇంటర్నేషనల్ – జర్మన్ లాంగ్వేజ్ ట్రైనింగ్ కమ్ ప్లేస్‌మెంట్ ప్రోగ్రాం" నేడు అనంతపురం ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మొదటి బ్యాచ్‌కు 42 మంది సభ్యులు ఎంపికయ్యారు. ఒక్కో అభ్యర్థి B.Sc/GNM నర్సింగ్ పూర్తిచేసి కనీసం ఒక సంవత్సరం పని అనుభవం కలిగి ఉన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా హాజరైన వారు:

1. డీఆర్‌ఓ Malola, అనంతపురం జిల్లా.
2. P V Prathapa Reddy, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి (DSDO), అనంతపురం.
3. P. Vijayeswari Devi ప్రిన్సిపాల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, అనంతపురం.
4. B. Ananthamma, Vice principal.
5. కళాశాల అధ్యాపక సిబ్బంది మరియు APSSDC అధికారులు.

ఈ సందర్భంగా డీఆర్‌ఓ గారు మాట్లాడుతూ, ఈ తరహా అంతర్జాతీయ ప్రోగ్రాములు నర్సింగ్ విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను అందించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ శిక్షణలో జర్మన్ భాష, డాక్యుమెంట్ ట్రాన్స్‌లేషన్, వీసా ప్రాసెస్ మరియు జర్మనీలో ఉద్యోగ అవకాశాల ఏర్పాటును 2COMS ద్వారా అందిస్తారు. ఉద్యోగంలో చేరిన తరువాత అభ్యర్థులకు నెలకు రూ. 1.80 లక్షల నుండి రూ. 3.10 లక్షల వరకు జీతం లభిస్తుంది. అలాగే, వీసా మరియు ఫ్లైట్ టికెట్ ఖర్చులు కూడా సంస్థ ద్వారా భరించబడతాయి.

### ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి
### జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్‌కి ఘన స్వాగతం





అనంతపురం పెన్ పవర్ జూలై 19 : అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి మరియు అనంతపురం జిల్లా అడ్మినిస్ట్రేషన్ జడ్జ్ (పరిపాలన న్యాయమూర్తి) జస్టిస్ జి.రామకృష్ణ ప్రసాద్ గారిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించి ఘన స్వాగతం పలికారు.

### స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా
### తిరుపతి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు







**తిరుపతి పెన్ పవర్ జూలై 19 :** రేణిగుంట మండలం తూకివాకం వద్ద ఇంటిగ్రేటెడ్ వేస్ట్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి. ట్రీట్ చేసిన నీటిని ఎలా సద్వినియోగం చేస్తున్నారని అధికారులను ప్రశ్నించిన సీఎం. రీసైకిలింగ్ కోసం వచ్చిన ఘన వ్యర్థాలను వినియోగించుకున్న తర్వాత వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని సూచన. తిరుపతి సహా 40 నుంచి 50 కిలోమీటర్ల పరిధిలో సేకరించిన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు సద్వినియోగం చేసుకునేలా చూడాలని స్పష్టం చేసిన సీఎం. విశాఖ సహా పరిసర ప్రాంతాల్లోనూ ఇదే తరహాలో వ్యర్థాలను సద్వినియోగం చేసేలా చూడాలని స్పష్టం. ఇళ్ల నుంచి, మార్కెట్ నుంచి సేకరించిన కూరగాయల వ్యర్థాలను ఎంత మేర ఎరువులగా తయారు చేస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి.

### కడప నగర సమగ్రాభివృద్ధి..
## లక్ష్యాల సాధనకై సిపిఐ పోరాటాలు



**కడప పెన్ పవర్ జూలై 19 :** మహాసభలో సిపిఐ నగర కార్యదర్శిగా యన్.వెంకట శివ తిరిగి ఎన్నిక..సహాయ కార్యదర్శిలుగా ఉద్దే మద్దిలేటి, శంకర్ నాయక్ ,63మంది తో కౌన్సిల్ సభ్యుల ఎన్నిక.. కడపలో నగరంలో జరిగిన సిపిఐ నగర 7 వ మహా సభలో నగరాభివృద్ధి, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకై సిపిఐ భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ చేపట్టినట్లు సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ పేర్కొన్నారు. శనివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకట శివ మాట్లాడుతూ మహాసభలో సిపిఐ నగర కార్యదర్శి గా తిరిగి ఎన్నికైనానని, సహాయ కార్యదర్శిలుగా మద్దిలేటి శంకర్ నాయక్‌లు ,21 మంది తో కార్యవర్గం, 63 మందితో కౌన్సిల్ సభ్యుల ను ఎన్నుకున్నట్లు తెలిపారు. మహాసభలో గత మూడు సంవత్సరాల కార్యకలాపాలను సమీక్ష చేసి ప్రస్తుత రాజకీయ, సామాజిక అంశాలపై చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ చేపట్టినట్లు వారు పేర్కొన్నారు. కడప ను స్మార్ట్ సిటీగా గుర్తించి అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇందులో కేటాయింపులు చేపట్టాలన్నారు. త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పథకం (యుజిడి) పరిపూర్తిచేయాలన్నారు. పాత కడప చెరువుతో సహా నగరంలోని చెరువులన్నింటిలో సుందరీకరణ పనులు చేపట్టి అభివృద్ధి చేయాలన్నారు. పేద మధ్య తరగతి వర్గాలు ఎక్కువగా నివసిస్తున్నటువంటి మురికివాడ ప్రాంత కాలనీలలో మాలిక్ వసతులను మెరుగుపరచాలన్నారు. . కడప నగరం జలమయం, అర్హులైన పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, టిడ్కో ఇళ్ళ పెండింగ్ పనులను పరిపూర్తి చేసి లబ్ధిదారులు అందరికీ వెంటనే ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వ లేఔట్ కాలనీలలో నీళ్లు, విద్యుత్, రోడ్లు ,కాలువలు తదితర మౌలిక వసతులను కల్పించాలన్నారు.ఆలంఖాన్ పల్లె స్మశాన సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు.నగరంలో దొంగతనాలు తదితర క్రైమ్ రేటు నియంత్రణకు, బాలికలు, మహిళలపై వేధింపుల కట్టడికి పోలీసు వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. రిమ్స్ అభివృద్ధికి నిధులు కేటాయింపులు చేపట్టి, డాక్టర్ల కొరత తీర్చాలన్నారు. . ఈ సమావేశం లో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు ఉద్దే మద్దిలేటి, బి.శంకర్ నాయక్, నగర కార్యవర్గ

# స్వచ్ఛ ఆంధ్ర ...స్వర్ణాంధ్ర

**(3వ పేజీ తరువాయి)** ఎకానమీ సిద్ధాంతాన్ని పాటించడం ద్వారా సాధించవచ్చన్నారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడానికి స్వయం సహాయక సంఘాల ద్వారా ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారుచేసి అందరికీ అవగాహన కల్పిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన పిలుపుమేరకు కలెక్టరేట్, మండల కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, అక్టోబర్ రెండవ తేదీ నాటికి ప్లాస్టిక్ రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడరాదని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వీటి వల్ల పర్యావరణంతో పాటు జంతువులు, మనుషులకు కూడా అనారోగ్య పాలవడమే కాకుండా,జిల్లా ఉనికికే ముఖ్య కారణమైన ఆలయాల పరిసరాలు కూడా అపరిశుభ్రం అవుతున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు అందరూ ప్రతిజ్ఞ తీసుకుందామన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కు జూలై 17న జాతీయస్థాయిలో సూపర్ స్వచ్ లీగ్ అవార్డును గౌరవ రాష్ట్రపతి గారి చేతుల మీదుగా అందుకున్నామన్నారు. ముఖ్యమంత్రి గారి పిలుపునందుకొని ఎంతో ఉన్నతమైన పి4 కార్యక్రమాన్ని బాటమ్ 20%లో ఉన్న ప్రజలను వారికి అవసరమైన సహాయం, శిక్షణ, ఆర్థిక అవసరాలు, సౌకర్యాలు కలిగించేందుకు మార్గదర్శకులుగా మారి సహాయం కోరే వారిని బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 8500 బంగారు కుటుంబాలను మార్గదర్శకులు దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర, పి 4 వంటి కార్యక్రమాలను ప్రభుత్వం బాధ్యతాన్ని కాకుండా మనందరి కలగా గుర్తించి మన జిల్లాను భారత దేశంలో అభివృద్ధి చెందిన జిల్లా గా మార్చేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని అన్నారు. తిరుపతి జిల్లా యంత్రాంగం ముఖ్యమంత్రి గారి ఇచ్చిన స్ఫూర్తితో క్లీన్ హెల్తీ, పాస్పరస్ ఆంధ్రప్రదేశ్ ను సాకారం చేయడానికి కృషి చేస్తామన్నారు.

# భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలపై సమావేశం



**నంద్యాల, పెన్ పవర్ జూలై 19 :** జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలను నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులకు క్లుప్తంగా వివరించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ లోని తమ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఎన్ ఎల్ ఎం టీం సభ్యులు మరియు జిల్లా అధికారులతో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 19 నుంచి 29వ తేదీ వరకు జిల్లాలోని నంద్యాల, ఉయ్యాలవాడ, జూపాడుబంగ్లా, ఈ 3, మండలాలకు సంబంధించిన 8, పంచాయతీలలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు క్షేత్రస్థాయి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. వీరికి మన జిల్లాలో భారత ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు ఎలా జరుగుతున్నాయి వంటి విషయాలను క్షేత్రస్థాయిలో క్లుప్తంగా వివరించాలన్నారు. ఇందులో ముఖ్యంగా వ్యవసాయ శాఖ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతి రాజ్, హౌసింగ్, గ్రామపంచాయతీలలో అమలు చేసే డిజిటల్ పంచాయతీలు, ఎన్ఆర్ఈజీఎస్ పనులు, డిఆర్ డిఎ అమలు చేసే సంక్షేమ పథకాలకు సంబంధించిన పనులను అధికారులందరూ సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకొని వారికి చూపించాలన్నారు. ఇందులో బెస్ట్ ప్రాక్టీస్ ఏమైనా ఉన్నట్లయితే అందుకు సంబంధించిన వీడియోలు, సమాచారాన్ని వారికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ, వ్యవసాయ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శివవరం గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు"



నంద్యాల పెన్ పవర్ జూలై 19 : అవుకు మండలం శివవరం గ్రామంలో కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన అనంతరం నిర్వహించిన సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రసంగం. నేడు గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి సూచన మేరకు శ్రీకారం చుట్టామని.. గ్రామాల్లో పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపిన మంత్రి నేడు శివవరం గ్రామంలో రూ. 60 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజ్ కాలువలు అభివృద్ధి చేశాం. శివవరం గ్రామంలో దాదాపు 1100 ఓట్లు ఉంటే 653 ఓట్ల మెజారిటీ ఇస్తే వైసిపి నాయకులు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి. నిజంగా స్థానిక వైసీపీ నాయకులు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు.. నిజంగా నాడు మీరు అభివృద్ధి బటన్ నొక్కి ఉంటే నేడు 11 సీట్లకు ఎందుకు పరిమితం అవుతారు. స్థానిక ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి క్రిమినల్ చరిత్రతో ప్రజల రెచ్చగొడుతున్నారు.. గతంలో ఫ్యాక్షన్ తో అట్టుడికి పోయిన ప్రాంతాలు ఇవి.. మళ్లీ ఆ పాత గాయాలను రేప వద్దు. నేడు వైసిపి నేతలపై అక్రమ కేసులు పెడుతున్నామని వాపోతున్నారు.. 2014 – 19 మధ్య ఎన్ని అక్రమ కేసులు పెట్టాము.. 2019 – 24 మధ్య ఎన్ని అక్రమ కేసులు పెట్టారో రికార్డు చూస్తే అర్థమవుతుంది. స్థానిక నాయకుడు రాజశేఖర్ రెడ్డి, ఆయన భార్య కూడా కేసులు పెట్టి ఇంటికి వెళ్లి దుర్మార్గాలకు పాల్పడిన వ్యక్తులు మీరు.. నేడు మీ పాపం పండింది. గతంలో నాపై 11 అక్రమ కేసులు పెట్టారు.. ప్రెస్ మీట్ లు పెడితే కూడా నాపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టిన చరిత్ర మీది. ఏడాది కాలంలో కాటసాని రామిరెడ్డిపై మేము ఎన్ని కేసులు పెట్టామో చెప్పాలి... టిడిపి వైసిపి పాలన మధ్య వ్యత్యాసం ప్రజలు ఇప్పటికైనా తెలుసుకోవాలి. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా కబ్జా చేస్తే వాటిని గుర్తించి స్వాధీనం చేసుకుని.. కబ్జాదారులపై కఠినంగా వ్యవహరించాలని రెవెన్యూ అధికారులకు సూచించిన మంత్రి రైతు సంతోషంగా చల్లగా ఉండాలని కోరుకునే ప్రభుత్వం మాది. గతంలో స్థానికంగా శివవరంలో స్వార్థం, డబ్బుల కోసం బ్రిడ్జిని ప్రారంభించి అసంపూర్తిగా నిలిపివేశారు. ఇప్పుడు దానిని పూర్తి చేయాలంటే దాదాపు రూ. 4కోట్లు ఖర్చు అవుతుంది.. రైతులు సహకరిస్తేనే ఈ బ్రిడ్జిని ప్రభుత్వం పూర్తి చేయగలదు. స్థానికంగా ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ కావాలని కోరుతున్నారు.. సొంత నిరుధులతో 2 నెలల్లో పూర్తి చేస్తామన్న మంత్రి. 2019లో వైసీపీని గెలిపిస్తే ఈ గ్రామ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలన్నారు. తాము శివవరం – పొదిగేడు మధ్య రూ. 1.40 కోట్లతో ఆర్ అండ్ బి బ్రిడ్జిని నిర్మిస్తున్నాం. ఈ పాలెగాళ్లు మళ్లీ బయటికి వస్తామని చెప్తున్నారు.. వచ్చి ఏం చేస్తారో చెప్పాలి. నేడు గ్రామానికి సంబంధించి మరికొన్ని పెండింగ్ సమస్యలను నా దృష్టికి తీసుకురావడం జరిగింది.. ఒక్కసారిగా ఆయా సమస్యలు పరిష్కరించ లేకపోయినా ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చిన మంత్రి



గతంలో వైసిపి హయాంలో గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేశారు : మేము పింఛన్ 4 వేలకు కి పెంచామని, తల్లికి వందనం అమలు చేస్తున్నామని, దీపం పథకం కింద మూడు సిలిండర్లు ఇస్తున్నామని, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామని చెబుతున్నందుకు మీరు పాదయాత్ర చేస్తారా.. సమాధానం చెప్పాలి? సూపర్ సిక్స్ లో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకున్న ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వం అనుభవం కలిగిన నాయకుడు.. ఈ రాష్ట్రం, ప్రజలు అభివృద్ధి చెందాలని కోరుకునే నాయకుడు.. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు అనుభవం కలిగిన చంద్రబాబునాయుడు, టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న చేస్తున్నాం.. గతంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చాము.. దానికి అనుగుణంగా నేడు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నాము. గతంలో రాష్ట్రం నుంచి పారిపోయిన పరిశ్రమలు నేడు పరిగెత్తుకొస్తున్న పరిస్థితి. నేడు రాష్ట్రానికి పెట్టుబడులు వరదల్లా వస్తున్నాయి. నేడు కూటమి ప్రభుత్వం హయాంలో పోలవరం ప్రాజెక్టును పరిగెత్తిస్తున్నాం. గత ఐదేళ్లలో దేశంలో రాజధాని లేని నగరంగా అమరావతిని నిర్వీర్యం చేశారు. నేడు అమరావతిని దేశంలోనే గొప్ప అద్భుతమైన రాజధానిగా తీర్చిదిద్దుతున్నాం. గతంలో సంపూర్ణ మధ్య నిషేధం అని చెప్పి ప్రజలను మభ్యపెట్టి.. నకిలీ బ్రాండ్లు అమ్మి ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెట్టారు. మళ్లీ పాదయాత్ర చేస్తామని నేడు వైఎస్ఆర్ నాయకులు చాలెంజ్ చేస్తున్నారు అధికారంలో ఉన్నప్పుడు పరదాల చాటున.. తాడేపల్లి ప్యాలెస్ లో దాక్కున్న జగన్ మోహన్ రెడ్డి.. నేడు ఏ ముఖం పెట్టుకుని పాదయాత్ర చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. శివవరం గ్రామంలో భూముల రీ సర్వే సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చిన గ్రామస్తులు.. పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గత వైసిపి ప్రభుత్వంలో నిర్వహించిన భూముల రీసర్వే వలన స్థానికంగా అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయని, సరిహద్దుల విషయంలో సరియైన ప్రణాళిక పాటించకపోవడంతో రైతుల ఇబ్బంది పడుతున్నారని శివవరం గ్రామస్తులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకురాగా.. వెంటనే స్పందించిన మంత్రి.. ఎమ్మార్వో నుండి జరిగిన అవకతకులపై వివరాలు కోరగా.. రాష్ట్రస్థాయి నుంచి భూముల రీసర్వే పై మాన్యువల్ ప్రకటిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎమ్మార్వో బదులిచ్చారు.. ఈ అంశంపై స్పందించిన మంత్రి పూర్తి నివేదికను త్వరితగతిన అందిస్తే.. ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి చర్చించి రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని స్థానిక ప్రజలకు మంత్రి హామీ ఇవ్వడం జరిగింది..

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ జూలై 19 :** ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని, స్వచ్ఛ గ్రామం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, దేశాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నార్పల





మండలంలోని బొందలవాడ గ్రామ పంచాయతీలో "అంతం – ప్లాస్టిక్ కాలుష్యం" అనవసరమైన ప్లాస్టిక్‌లు మరియు సంబంధిత కాలుష్యాన్ని నివారించాలనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం ఈరోజు గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని అనంతపురం మున్సిపాలిటీలో ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా దానిని అమలు చేస్తున్నామన్నారు. రోజు ఇంటి దగ్గర నుంచి చెత్త సేకరణతో పాటు దానిని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ కు తీసుకువచ్చి దాని ప్రాసెసింగ్ పై దృష్టి పెడుతున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న చెత్తను తొలగించే పని మొదలైందని, రాబోయే రోజుల్లో జిల్లాను స్వచ్ఛ అనంతపురంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలు కూడా ఇంటా, బయట, కార్యాలయాల్లో, అన్నిచోట్ల పరిశుభ్రతని పాటించాలన్నారు. ఈ కార్యక్రమం కింద సందేశం స్ఫూర్తిదాయకంగా ఉండాలని, గ్రామం, ఇళ్లు, బడి, వీధులు బాగుండాలని, అప్పుడు గ్రామం, జిల్లా, దేశం బాగుంటుందన్నారు. జిల్లాలో ఒక మంచి చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం గ్రామంలో ఉండడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కింద కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్ వాడడం లేదని, ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని, ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు. ఇంటి వద్దనే పరిశుభ్రత చర్యలు వాడడానికి ఉపాధి హామీ కింద చాలా పనులు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామంలో నిలబడే నీటి వద్ద కమ్యూనిటీ సోక్ పిట్లను ఏర్పాటు చేయాలని, దాని ద్వారా నీరు ఇంకి బోర్లు రిచార్జ్ అవుతాయన్నారు. ఇంటిపైన రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు ఏర్పాటు చేసి నీరు ఇంకెలా చూడాలన్నారు. నీటిని మీరు కాపాడాలని, అనంతరం నీరు వాడాలని సూచించారు. గ్రామంలో బీటీ రోడ్లను, ఓపెన్ జిమ్, డ్రైన్స్ ను మంజూరు చేస్తామన్నారు.

**గోకులం షెడ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ :**

ఈ సందర్భంగా గ్రామంలో రైతు రామాంజనేయులు s/o నల్లప్పకు ఉపాధి హామీకి పథకం కింద గోకులం షెడ్డు 2.30 లక్షల రూపాయలతో మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయగా, షెడ్డును రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రైతుతో మాట్లాడుతూ పశువులకు మేత ఎక్కడ నుంచి తీసుకొస్తారు, మీకు పొలం ఎంత ఉంది, ఏ పంట పెట్టారు, ఈ షెడ్డు మీకు అనుకూలంగా ఉంటుందా అంటూ పలు వివరాలను ఆరా తీసి షెడ్డును మంచిగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం అక్కడే కంపోస్ట్ పిట్ కు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. తదనంతరం ఉపాధి హామీ కింద లబ్ధిదారురాలు లక్ష్మీదేవి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు భూమి పూజ చేసి, దీనివల్ల ఏం ఉపయోగాలు ఉంటాయనేది లబ్ధిదారులను అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్ తనిఖీ :**

ఆ తర్వాత గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం (ఎస్.డబ్ల్యూ.పి సి షెడ్)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చెత్త తీసుకువచ్చి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, వర్మీ కంపోస్ట్ అమ్మకాలు కొనసాగించాలని ఆదేశించారు. ఇక్కడ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని స్వచ్ఛంద ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్, అందరిచేత ఏపీఓ చేయించారు. తదనంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తనిఖీ చేశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను తనిఖీ చేసి, పాఠశాల ఆవరణంలో రూఫ్ ఆఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటుకోసం జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో క్లాప్ మిత్రలను జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, సర్పంచ్ లు సన్మానించారు. ఇంటింటికి చెత్త బుట్టలను, క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలకు సంబంధించి కోటిన్నర రూపాయల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ మహిళలకు అందజేశారు. చివరగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు జిల్లా కలెక్టర్ కు చిరు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, పిడి సలీం భాష, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆలం శిరీష, ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు, తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మమతాదేవి, ఏపీవో ఎర్రమ్మ, పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్ లు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర..

## - జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి





**నంద్యాల, పెన్ పవర్ జూలై 19 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యాలయాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సిబ్బందిని ఆదేశించారు. శనివారం సాయంత్ర కలెక్టరేట్ లో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర స్వచాంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఇందులో భాగంగా కలెక్టరేట్లోని ప్రతి కార్యాలయంలో తమ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు సిబ్బంది కలిసి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే కలెక్టరేట్ కార్యాలయ పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టరేట్ పరిసరాలలో ఉన్న చెత్తను, ప్లాస్టిక్ ను ఏరి వేసి శ్రమదానం చేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో పరిశుభ్రత పెంపొందించడానికి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా రూపొందించడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది, కలెక్టరేట్ లో ఉన్న వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.

# నువ్వు లేకపోతే ఈ లోకం ఏమీ ఆగిపోదు

## పిచ్చి భ్రమల్లో బతకొద్దు - సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి



**కడప పెన్ పవర్ జూలై 19 :** "ఒక సిస్టమ్, ఆర్గనైజేషన్, రిలేషన్‌షిప్ ఇలా దేనిలో ఉన్నవారినైనా ఇంకొకరితో రీప్లేస్ చేయొచ్చు. 'నేను లేకపోతే ఈ కంపెనీ.. ఆఫీస్.. ఇల్లు.. రాష్ట్రం.. దేశం.. ఏమైపోతుందో' అని చాలా అనుకుంటారు. ఏం నష్టం లేదు. అన్నీ మామూలుగానే నడుస్తూ ఉంటాయి. మీలో ఉన్న ప్రత్యేక లక్షణం వల్ల జీవితంలో ఈ స్థాయిలో ఉండవచ్చు. మీకున్న అనుభవం, మీరు ఆలోచించే విధానం, మీరు ఆఫీస్‌కు వచ్చినప్పుడు మీతో వచ్చే ఎనర్జీ ఇలా ఎన్నో మంచి లక్షణాలు మీలో ఉండవచ్చు. ఆ విషయంలో మీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. అయినా, మీ టైమ్ బాగుండక పోయినా, దగ్గర పడినా అందరూ పక్కన పెడతారు" "ఎన్నో ఏళ్లు పనిచేసిన కంపెనీలో మీ రిటర్మెంట్ రోజున బాగా భావోద్వేగానికి గురవుతూ మాట్లాడుతూ ఉంటారు. అప్పటివరకూ సాధించిన వాటి గురించి చెబుతూ ఉంటారు. కానీ, ఇటు మీ స్పీచ్ నడుస్తుంటే, మీ యాక్సిస్ కార్డును ఇంకొకడు డి-యాక్టివేట్ చేస్తుంటాడు. మరొకడు మీ అఫీషియల్ మెయిల్ ఐడీ పాస్‌వర్డ్ మార్చేస్తాడు. మీకు కాఫీ ఇచ్చే బాయ్ అప్పటికే మీ డెస్క్ ఖాళీ చేసి, అన్నీ మీ కారులో పెట్టేసుంటాడు. మీ సహచర ఉద్యోగులు మిమ్మల్ని ఎంతో మిస్ అవుతున్నామని కన్నీళ్లతో చప్పట్లు కొడుతూ ఉంటారు. అదే సమయంలో మీ తర్వాత ఆ కుర్చీలో కూర్చొనేవాడు మీ పక్కనే బాధగా నిలబడి, మీ స్పీచ్ అయిపోగానే ఓ పెగ్ వేద్దామని చూస్తుంటాడు. వీడ్కోలు పార్టీ అయిపోగానే అందరూ మిమ్మల్ని మర్చిపోతారు. ఆ తర్వాత జీవితం అంతా ఇంట్లోనే" "ఆఫీస్ నుంచి ఎవరైనా వచ్చి మీ సలహాలు, సూచనలు తీసుకుంటారని ఎదురు చూడొద్దు. ఎవడూ రాడు. ఏదైనా సలహా కావాలంటే చాట్- జీపీటీని అడుగుతాడు. ప్రపంచం ఎంతో వేగంతో పరుగెడుతోంది. కళ్లు మూసి తెరిస్తే అన్నీ మారిపోతాయి. మనం అందరూ మర్చిపోకూడని విషయం ఏంటో తెలుసా? స్టీవ్‌జాబ్స్‌ను అతని సొంత కంపెనీలోనే రెండుసార్లు మార్చారు. జీవితమంతా నిరూపించుకుంటూ బతకలేం. మంచి పొజిషన్.. సక్సెస్‌లో ఉన్నప్పుడే అందరికీ గుర్తుంటాం. తర్వాత అందరూ మర్చిపోతారు. 'నేనే లేకపోతే' అని ప్రతి అత్తగారు అనుకుంటుంది. కానీ, కొత్త కోడలు వస్తుంది. ఆమెకంటే ఇల్లు బాగా చూసుకుంటుంది" "ఒకరి స్థానాన్ని మరొకరితో భర్తీ చేయడం అనేది అవమానించడం కాదు. మీరు చేయాల్సిన పనులు అక్కడ పూర్తయ్యాయని అర్థం. మిగిలిన జీవితం హాయిగా బతకండి. కొత్త నైపుణ్యాలు నేర్చుకోండి. కొత్త సవాళ్లను ఎదుర్కోండి. మిమ్మల్ని వీరు గౌరవించుకోండి. ఇంకా ఆఫీస్‌ను నెత్తి మీద పెట్టుకుని మోయద్దు. హాలీడేకు వెళ్లండి. మీ పెంపుడు జంతువుతో సరదాగా ఆడుకోండి. పవర్.. మనీ.. సక్సెస్.. జీవితాంతం ఉండవు. అవి ఉన్నప్పుడు లేనప్పుడూ బతకడం నేర్చుకోవాలి 'నేనే లేకపోతే..' అనే ఆలోచన వస్తే, ఒక్కటే గుర్తు పెట్టుకోండి. మీరే లేకపోతే ఈ ప్రపంచం ఇంకా ప్రశాంతంగా ఉంటుంది. ఏదీ ఆగదు. పాత నీరు పోతూనే ఉంటుంది కొత్త నీరు భర్తీ చేస్తూనే ఉంటుంది. జస్ట్, ఎ లైఫ్, ఇట్ హేపెన్స్..!..

# టూ టౌన్ సిఐ వాహనాల తనిఖీలు



**శ్రీకాళహస్తి పెన్ పవర్ ,జూలై 19 :** శ్రీకాళహస్తిలోని టూ టౌన్ పరిధిలో గల. నంది సర్కిల్ వద్ద సీఐ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ వాహనాల తనిఖీల లో ద్విచక్ర, ఆటో వాహనాల ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పత్రాలు తనిఖీలు చేసినారు. సరైన పత్రాలు లేని వాటికి జరిమానా విధించారు. ప్రతి వాహనదారుడు సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని టూ వీలర్ వ్యక్తి హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని తెలియజేశారు.


## జగన్ ఫోటో ఉంటేనే చంద్రబాబుకి వణుకు

- కూటమి చెప్పిందొకటి.చేసేది మరొకటి!
- మేనిఫెస్టో అంశాలు అన్నీ అబద్ధాలే!
- 34వార్డు బాబు షూరిటీ మోసం గ్యారంటీలో వాసుపల్లి ధ్వజం.



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 19** : జననేత జగనన్నను ఓడించేందుకు ఒంటరిగా వచ్చే దమ్ము లేక చంద్రబాబు మూకుమ్మడిగా పార్టీలతో జతకట్టి గెలిచినప్పటికీ నిజమైన ప్రజాబలంలో వైయస్సార్సీపిదే విజయమని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఇప్పటికీ ఎక్కడికి వెళ్లినా జగనన్న పై పెంచుకున్న ప్రజా ఆదరణ చూసి చంద్రబాబు ఓర్వలేక అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటు అన్నారు. 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో వాసుపల్లి తో పాటు స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ప్రెసిడెంట్ బోలవరపు జాన్ వెస్లీ,జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భరత్ పాల్గొని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలు మా జగనన్న పేరు వెంటనే చంద్రబాబుకు వెన్నులో వణుకు పుడుతుందని వాసుపల్లి అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ తిరిగినా ఏ నోట విన్న ఇంకా జగనన్న మాటే వినిపిస్తుందన్నారు. ఆయన ఇంటింటికీ ఇచ్చిన సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వంలో పేదలకు చేరడం లేదన్నారు. జగన్ ఫోటో ఉంటేనే వణికిపోతున్న పచ్చనేతలు ఆయన పథకాలను కూడా కనుమరుగు చేశారని సంబర పడిపోతున్నార న్నారు. కానీ త్వరలో జగనన్న ప్రభుత్వం రానున్నదని, పేదల పక్షాన వైఎస్ఆర్సిపి నిలబడి న్యాయ పోరాటం చేస్తామని తెలియచేశారు. కార్యక్రమంలో శ్రీ ఎర్నిమాంబ ఆలయ చైర్మన్ లండ రమణ, రాష్ట్ర నాయకులు లింగం శీను, జిల్లా వాలంటరీ విభాగం ఉపాధ్యక్షుడు దూడ అప్పారావు, అది విష్ణు, బడ్డీ బోయిన అప్పారావు, గరికిన వెంకటేష్, కడవల నాగమణి, అంబటి అప్పలరాజు, సీనియర్ నాయకులు గార తాత అబ్బాయి, పిల్లి సత్తిబాబు, యేసాలపు రాజు, వాసుపల్లి చిన్న, సూరాడ లక్ష్మణరావు, నగల శ్రీను, చల్ల పిల్లి సత్తిరాజు, గాలి పార్వతి, వాసుపల్లి ధనరాజు, స్టేట్ మాజీ డైరెక్టర్ రేయి డేవిడ్ రాజ్ ,స్టేట్ %=×% సెక్రటరీ దస్మాంతుల చిన్ని, జిల్లా సెక్రటరీ అభిరెడ్డి ఆది విష్ణు, కార్పొరేటర్ బిపిన్ జైన్, కో ఆప్షన్ నెంబర్ షరీఫ్,%జుఇ% కార్పొరేటర్ పచ్చరపల్లి రాము, వార్డ్ ప్రెసిడెంట్ వాసు పీతల, భీశెట్టి ప్రసాద్,రాజా రెడ్డి, ముత్తబాటుల రమేష్ ,లక్ష్మి,దశమంతులు మాణిక్యాలరావు,నీలపు సర్వేశ్వర రెడ్డి, ముజీబ్ ఖాన్, మెహమ్మద్ యాషిన్ ,అరుగుల రాజుబడిబోయిన గోవిందా,లక్ష్మి, సాయి ,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు ఆకుల శ్యామ్,సూర్య నాయుడు,సువర్త రాజు,కొణతాల కృష్ణవేణి,కోటి, కోరాడ సురేష్, సాగర్, రాంరాజు, బుల్లెట్ రవి,తమ్మినేని శ్రీను,చేపల నూకరాజు (బుడ్డి ), పడాల సూర్య,చింతకాయల వాసు, చేపల రాజు, మౌళిష్,నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి బ్యాంక్ రుణాలు మంజూరుకై చైర్మన్ కి వినతి



**గాజువాక :పెన్ పవర్ ,జూలై 19**
బి హెచ్ ఈ ఏల్ ,హెచ్ పి వి పి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు ఆధ్వర్యంలో
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మెన్ కోన తాతా రావు ని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడి ఉన్నటువంటి కుటుంబాలలో ఎస్సీ ఎస్టీ లు వ్యాపారం చేసే వాళ్ళకి ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ముందుకు వెళ్లే వారిని ప్రోత్సహించాలని లోన్స్ ఇప్పించే విధంగా కృషి చేయాలని కోరారు . దానికి వారు సానుకూలంగా స్పందించి నిజాయితీగా వ్యాపారం చేసుకున్న ప్రతి ఒక్క కుటుంబానికి కూడా

డిసిసిబి తరఫున ప్రోత్సహిస్తామని తక్కువ వడ్డీ రేట్లకే లోన్స్ వస్తాయని హామీ ఇచ్చారని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు . ఈ కార్యక్రమంలో కొల్లి దేముడు, కంచిపాటి ప్రకాష్, ముద్రగడ శ్వేత, టెక్కలి భాస్కరరావు పాల్గొన్నారు అని ఒక ప్రకటనలో తెలియజేయుచున్నాను

## పేద కుటుంబానికి వాసుపల్లి రూ.5000 ఆర్థిక సాయం

**దక్షిణ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే నిస్వార్ధ సేవలు**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 19** :దక్షిణ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి, గణేష్ కుమార్ నిస్వార్ధ సేవలో నిరంతర ఆర్థిక సాయం చేస్తుండడం ఆదర్శంగా నిలుస్తున్నాయి. శనివారం ఉదయం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో ఓ పేద ఇంటికి వెళ్లిన వాసుపల్లికి వారి కష్టాలు చూసి చలించి తన సొంత నిధులతో ఆడారి వెంకటలక్ష్మికి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కరెంటు చార్జీలు పెంచమని చెప్పి బిల్లులు మోత మోగించడమే కాక ఆ పేరుతో పథకాలు తొలగించడం పట్ల పేదలు ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. మళ్లీ ఇప్పుడు స్మార్ట్ మీటర్లు అమర్చి స్మార్ట్ గా ప్రజల నుండి వసూలు చేయడానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని వాసుపల్లి గణేష్ కుమార్ కోరారు. కార్యక్రమంలో
జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,33 వ వార్డు ప్రెసిడెంట్ ముత్తాబత్తుల రమేష్, 33వ వార్డు ఎక్స్ కార్పొరేటర్ పచ్చి పిల్లి రాము, సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు వాసాల సుబ్రమణ్యం (సువార్త రాజు), ఆకులు శ్యామ్, సూర్య నాయుడు, అరుగుల రాజు,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ పోటీల నిర్వహణకు విశాఖ అనుకూలం






- అంతర్జాతీయ క్రీడావేదికగా విశాఖను తీర్చిదిద్దుతాం
- ఏపీలో క్రీడాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు కృషి
- క్రీడలు, క్రీడాకారుల విషయంలో శాప్ రాజీపడేది లేదు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జులై 19** :ఒలింపిక్స్ స్థాయి క్రీడాసదుపాయాలు కల్పినకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతిపాదిం చాలి వెస్ట్ ఎమ్మెల్యే గణబాబు అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు విశాఖపట్టణం అనుకూలం గా ఉంటుందని, అత్యుత్తమ ప్రమాణాలతో అంతర్జాతీయ క్రీడావేదికగా విశాఖను తీర్చిదిద్దుతామని వెస్ట్ ఎమ్మెల్యే పీజీవీఆర్ నాయుడు(గణబాబు), శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. స్థానిక జీవీఎంసీ అక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహించిన 10వ ఏపీ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ అక్వాటిక్ ఛాంపియన్షిప్ పోటీలను వారిరువురి చేతులు మీదుగా శనివారం ప్రారంభించారు. తొలుత వివిధ జిల్లాల నుంచి వచ్చిన స్పోర్ట్స్ టీమ్‌లు మార్చ్‌పాస్ట్ నిర్వహించిన అనంతరం శాప్ డైరెక్టర్లు, అక్వాటిక్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి పావురాలను విడిచిపెట్టి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ ఏపీలో క్రీడాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో క్రీడలు అభివృద్ధి చెందాయంటే ఆనాడు ఆయన చేసిన అభివృద్ధే కారణమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా స్విమ్మింగ్ పూల్స్ అన్ని మున్సిపాలిటీలు, అర్బన్ అథారిటీ పరిధిలో ఉన్నాయని, స్విమ్మింగ్ పూల్స్ నిర్వహణ విషయంలో సంబంధిత శాఖలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. దీనిపై ఏపీ స్పోర్ట్స్ అథారిటీ కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. క్రీడలు, క్రీడాకారుల విషయంలో శాప్ రాజీపడే ప్రసక్తే లేదని, క్రీడాకారులను ఇబ్బందులకు గురిచేసిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలోని క్రీడలను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సాయశక్తులా కృషి చేస్తుందన్నారు. పీ-3, పీ-4 విధానంలో క్రీడలను అభివృద్ధి చేసేందుకు పారిశ్రామికవేత్తులు, వ్యాపారవేత్తలు, దాతలు ముందుకొచ్చి క్రీడాసదుపాయాలకు కల్పనకు సహకరించాలని కోరారు. దీనికి సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, శాప్ నుంచి సంపూర్ణ సహకారం, ప్రోత్సాహం ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్స్ ఏర్పాటుకు కృషి చేస్తామన్నా రు. మెగా క్రీడా వేదికగా విశాఖను తీర్చిద్దుతాం.
రాష్ట్రంలోనే క్రీడలకు విశాఖపట్టణం పెద్దపీట వేస్తుందని, జాతీయ, ఏషియన్, అంతర్జాతీయ క్రీడలను సైతం నిర్వహించుకునేందుకు అనుగు ణంగా మెగా క్రీడా వేదికగా తీర్చిదిద్దుతామని వెస్ట్ ఎమ్మెల్యే పీజీవీఆర్.నాయుడు(గణబాబు) అన్నారు. అంతర్జాతీయ పోటీల నిర్వహణకు విశాఖ అనుకూలంగా ఉంటుందని, విశాఖలో నూ ఒలింపిక్స్ స్థాయి క్రీడాసదుపాయాలు కల్పించేందుకు ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతిపాదించాలని అన్నారు. 32 క్రీడలకుగానూ 8 క్రీడలకు విశాఖపట్టణం వేదికగా నిలుస్తుందన్నారు. ద్రోణాచార్య, అర్జున అవార్డు గ్రహీతలు సైతం ఇక్కడ అనేకమంది ఉన్నారన్నారు. 2027లో విశాఖపట్టణంలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించనున్నారని, దానికి అనుగుణంగా క్రీడాసదుపాయాలు కల్పించేందుకు శాప్, వీఎమ్ఆర్డీఏ కృషి చేస్తుందన్నారు.డీఎస్ఏ ఇండోర్ హాలు పరిశీలన..విశాఖపట్టణంలోని పాండురంగా పురంలో ఆధునికరిస్తున్న డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ హాలు పనులను శాప్ ఛైర్మన్ రవినాయుడు శనివారం పరిశీలించారు. త్వరిత గతిన పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించా రు. పోస్టర్ ఆవిష్కరణ.ఆగస్టు 15, 16 తేదీల్లో వైజాగ్‌లో నిర్వహించనున్న "న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్ వైజాగ్" పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు శాప్ ఛైర్మన్ రవినాయుడు విశాఖపట్ట ణంలోని అక్వాటిక్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ఈరోజు ఆవిష్కరించారు. కరణం మల్లీశ్వరిని కలిసిన శాప్ ఛైర్మన్.రిటైర్డ్ ఇండియన్ వెయిట్ లిఫ్టర్ శ్రీమతి కరణం మల్లీశ్వరిని విశాఖపట్టణం లోని ఓ హోటల్‌లో శాప్ ఛైర్మన్ రవినాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్‌లో వెయిట్ లిఫ్టింగ్ అకాడమీని స్థాపించాలని, దానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆమె కూడా సానుకూలంగా స్పందించారు.
ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్లు పి.బి.వి.ఎస్.ఎన్.బుచ్చిరాజు, కొవ్వాసు జగదీశ్వరి, ఎమ్.డి.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## సింగల్ యూజ్ ప్లాస్టిక్ వలన జరుగు నష్టాలు అవగాహన ర్యాలీ







**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జులై 19 :** ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ప్రతిష్టాత్మక స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం కింగ్ జార్జ్ ఆసు పత్రి సూపరింటెండెంట్ డాక్టర్. ఐ. వాణి థీమ్ అయిన ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ మీద ఆసుపత్రి డాక్టర్స్, నర్సులు, నర్సింగ్ విద్యార్థు లు మరియు సిబ్బందితో ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించి, సింగల్ యూజ్ ప్లాస్టిక్ వలన జరుగు నష్టాలు తెలియచేస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రం లో కలిసి పోవడం వలన సముద్ర జీవాలకు కూడా ప్రమాదకరం అని పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని క్యాన్సర్ కి కూడా ఇది ఒక కారణం కాబట్టి, అందరూ ఈ వ్యర్థాలు బయట పడవేయకుండా రీసైక్లింగ్ చేసే సంస్థలకు అందచేసి ఈ వ్యర్థాల వలన కలిగే నష్టాలను తగ్గించడానికి కృషి చేయాలి అని అవగాహన కల్పించారు. నర్సింగ్ స్టూడెంట్స్ కి ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్ మీద పోటీలు నిర్వహించి ప్రైజెస్ కూడా అందచేయడం జరిగింది తర్వాత హాస్పిటల్ లో %బాఖ్రా% మీద ర్యాలీ నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.ఐ వాణి గారితో పాటు డిప్యూటీ సూపరింటెండెం ట్లు డా.డి. రాధాకృష్ణన్, డా.జి.వాసవిలత, డా.వి.రవి, అడ్మినిస్ట్రేటర్ బి. వి. రమణ, స్వచ్ఛ ఆంధ్ర నోడల్ అధికారి డా.ఏ.రాజేష్, ఆర్ ఎం ఒ బంగారయ్య,నర్సింగ్ సూపరింటెండెంట్లు సి.హెచ్.పద్మావతి. మినిస్టీరియల్ సిబ్బంది మరియు నర్సింగ్ స్టూడెంట్స్ ఈ యొక్క కార్యక్రమం లో పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని



- పలు కేసులు ఉన్న నిందితుడు కుప్పిలి నవీన్ పై పి.డి.యాక్ట్
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్


**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జులై 19** :చట్టాన్ని తరుచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి భంగం కలిగిస్తూ, సమాజానికి ప్రమాదకరంగా మారుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, పలు కేసుల్లో నిందితుడిగా అరెస్టయిన రాజాం మండలం గురువాం గ్రామానికి చెందిన కుప్పిలి నవీన్ (19సం.లు) అనే వ్యక్తిపై పి.డి.యాక్ట్ ప్రయోగించి, ముందస్తు నేర నియంత్రణ చర్య ల్లో భాగంగా అతడిని నిర్భందించి, విశాఖపట్నం కేంద్ర కారాగానికి తరలించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 19న తెలిపారు. విజయన గరం జిల్లా రాజాం మండలం గురువాం గ్రామం లో నివాసం ఉంటున్న నిందితుడు కుప్పిలి నవీన్ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడి, ప్రజలతో అహంకారంతో దురుసుగా ప్రవర్తిస్తూ, ఇతరులకు హాని కలిగించే విధంగా చిన్న చిన్న విషయాలకే గొడవలు పడుతూ, భౌతిక దాడులకు పాల్పడుతూ, గత ఐదు సంవత్సరాల్లో విజయనగరం జిల్లా రాజాం పోలీసు స్టేషనులో 4 కేసుల్లోను, సంతకవిటి పోలీసు స్టేషనులో 8 కేసుల్లోను (మొత్తం 12కేసులు) నిందితుడిగా అరెస్టు అయ్యారన్నారు. కుప్పిలి నవీన్ ప్రవర్తన సమాజానికి హానికరంగా మారుతున్న కారణంగా నేరాల నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న ముందస్తు చర్యల్లో భాగంగా కుప్పిలి నవీన్ (19 సం.లు)పై పి.డి.యాక్ట్ అమలు చేయాలని కోరుతూ రాజాం పోలీసులు జిల్లా పోలీసు కార్యాలయంకు ప్రతిపాదనలు పంపగా, వాటిని సిఫార్సుచేస్తూ జిల్లా కలెక్టరు డా. బి.ఆర్. అంబేద్కర్ గార్కి ప్రతిపాదనలు పంపామన్నా రు. నిందితుడు కుప్పిలి నవీన్ పై ఇప్పటికే రాజాం పోలీసు స్టేషనులో రౌడీ షీటు ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. రాజాం పోలీసుల ప్రతిపాదనలను జిల్లా కలెక్టరు డా.బి.ఆర్.అంబే ద్కరు పరిశీలించి, నిందితుడి ప్రవర్తన సమాజానికి ప్రమాదకరంగా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తిగా మారుతున్నాడని భావించి, నిందితుడు కుప్పిలి నవీన్ ను నిర్భందించి, విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగించినా, చైన్ స్నాచింగ్స్, రోబరీ, గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణకు పాల్పడినా, భూదురాక్రమణలకు పాల్పడినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, సమాజానికి ప్రమాదకరంగా మారితే ఉపేక్షించేది లేదన్నారు. అటువంటి నిందితులను గుర్తించి, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టడానికి వెనుకాడబో మన్నారు. నిందితుల ప్రవర్తనను ఎప్పడప్పుడు పరిశీలించి, అటువంటి వ్యక్తులపై షీట్లు ప్రారంభించడం, పి.డి.యాక్టుకు ప్రయోగించడం, నేరాల నియంత్రణకు ముందస్తుగా నిర్భందిస్తామన్నారు. కావున, నిందితులు సత్ప్రవర్తనతో, చట్టాన్ని గౌరవిస్తూ జీవించాల ని, నేర ప్రవృత్తిని విడనాడాలన్నారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తులపైనా, వివిధ క్రిమినల్ కేసుల్లో అరెస్టుకాబడిన నిందితులపై నిరంతర నిఘా ఉంటుందని, ఎవరైనా చట్ట వ్యతిరేక
కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.


## పెందుర్తి పోలీస్ స్టేషన్లో స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**పెందుర్తి, పెన్ పవర్, జూలై 19 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి ఆదేశాల మేరకు, జోన్-2 డీసీపీ మేరీ ప్రసాంతి మార్గదర్శనంలో, వెస్ట్ సబ్‌డివిజన్ ఏసీపీ పృధ్వీరాజు పర్యవేక్షణలో ఈ రోజు పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె.వి.సతీష్ కుమార్ నాయకత్వంలో స్వచ్ఛంద్ర మరియు స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక శుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి పోలీస్ స్టేషన్ ఆవరణ, కార్యాలయ ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలు మరియు స్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త దుమ్ము తొలగించడమే కాకుండా, వాహనాల నిలిపివేతను క్రమబద్ధీకరించడం, చెత్త నిర్మూలన వంటి చర్యలు చేపట్టారు. పోలీస్ సిబ్బంది అందరూ సమిష్టిగా పాల్గొని, శ్రద్ధా భక్తులతో శుభ్రతా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా శుభ్రత పట్ల బాధ్యతాయుతమైన దృక్పథం ఏర్పడి, ఇతర శాఖలకు కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సాగింది. పౌరుల్లో స్వచ్ఛత పట్ల అవగాహన పెంచడం, ప్రజాస్వామిక కర్తవ్యంలో భాగంగా పోలీసులు కూడా ముందుండి మద్దతు ఇస్తున్నదీ కార్యక్రమం ఒక ప్రతిభావంతమైన మానవీయ చొరవగా నిలిచిందని అన్నారు.ం


## నేత్రపర్వంగా సాగిన స్వామివారి గరుడ సేవ





**సింహాచలం, పెన్ పవర్, జూలై 19 :** దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం,
శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామివారి దేవస్థానంలో స్వామివారి గరుడ సేవ నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని మండపంలో అధిష్టింపజేశారు. గరుడ సేవలో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# ఇంకా ఐసీయూలోనే పాక్ ఎయిర్ బేస్ లు... లేటెస్ట్ నోటమ్ ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** జమ్మూ కశ్మీర్ లోని పహల్గాంలోని బైసరన్ లోయలో ఆహ్లాదంగా గడుపుతున్న పర్యాటకులపై ఉగ్రమూకలు దాడి చేసి నరమేథం సృష్టించిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. దీంతో.. తొలుత ఉగ్రమూకలకు, తదుపరి పాక్ కు ముచ్చెమటలు పట్టించింది. అయితే.. నాడు భారత్ కొట్టిన దెబ్బకు పాక్ ఇంకా రిపేర్లు చేసుకుంటూనే ఉందనే విషయం తాజాగా తెరపైకి వచ్చింది.అవును... పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదులపై భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో 9 ఉగ్ర శిబిరాలతోపాటు సుమారు 100 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఈ సమయంలో తగుదునమ్మా అంటూ పాక్ సైన్యం రంగంలోకి దిగింది.. దీంతో భారత సైన్యం క్షిపణులతో విరుచుకుపడింది. పాక్ లోని కీలక ఎయిర్ బేస్ లను ధ్వంసం చేసింది. ఈ విధంగా నాడు భారత్ కొట్టిన దెబ్బ నుంచి పాకిస్థాన్ ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ జరిగి సుమారు రెండు నెలలు దాటినా.. రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ వద్ద ఉన్న ఒకే ఒక్క రన్ వే ఇప్పటికీ అందుబాటులోకి రాలేదు. దీంతో... ఆ విమానాశ్రయ మూసివేతను మూడోసారి పొడిగించింది పాకిస్థాన్. ఈ మేరకు తాజాగా నోటమ్ విడుదల చేసింది.ఇందులో భాగంగా.. ఆగస్టు 5 వరకు రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ వద్ద ఉన్న రన్ వే మూసివేసి ఉంటుందని తెలిపింది. అయితే ఆ మూసివేతకు గల కారణాలు మాత్రం వెల్లడించలేదు. వాస్తవానికి మే 10న భారత్ దాడి చేసిన నేపథ్యంలో తొలి నోటమ్ జారీ అయింది. దాంతో పంజాబ్ ప్రావిన్స్ లో ఉన్న ఈ ఎయిర్ బేస్ ఒక వారం రోజుల పాటు అందుబాటులో ఉండదని మాత్రం చెప్పింది.ఆ తర్వాత జూన్ 4న రెండో నోటమ్ జారీ చేసింది. అందులో... ఎయిర్ బేస్ మూసివేతను జులై 4 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ క్రమంలో తాజా నోటమ్ లో దాన్ని.. ఆగస్టు 5 వరకూ మూసివేస్తున్నట్లు వెల్లడించింది. ఇలా వరుస పొడిగింపుల వేళ.. భారత్ ఆపరేషన్ సిందూర్ దెబ్బకు పాక్ ఇంకా కోలుకున్నట్లు లేదనే చర్చ బలంగా జరుగుతోంది.
కాగా... ఈ ఎయిర్ బేస్ గురించి భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... భారత్ దెబ్బకు పాకిస్థాన్ లోని రహీమ్ యార్ ఖాన్ ఎయిర్ బేస్ ఐసీయూలో ఉందని రాజస్థాన్ లోని ఓ సభలో ఆయన ఎద్దేవా చేశారు. ఈ క్రమంలో తాజాగా.. ఆ ఎయిర్ బేస్ ఇంకా ఐసీయూలోనే ఉన్నట్లు తెలుస్తోంది.

# కేటీఆర్ కోసం కేసీఆర్ మౌనవ్యూహం! కవిత సంగతి ఏంటో?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పార్టీపై పట్టు కోసం అధినేత కేసీఆర్ కుమారుడు, కుమార్తె మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతోంది. అయితే ఈ విషయంపై అధినేత కేసీఆర్ వ్యూహాత్మక మౌనం పాటిస్తున్నట్లు చెబుతున్నారు. కానీ, పరిస్థితులను గమనిస్తే కుమారుడు కేటీఆర్ కి పగ్గాలు అప్పగించడానికే ఆయన ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నారని అంటున్నారు. తాజా రాజకీయాలు ఇవే సంకేతాలిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్సెస్ కేటీఆర్ అన్నట్లుగా రాజకీయం మారుతోందని అంటున్నారు. కేసీఆర్ కూడా సరిగ్గా ఇదే ఆశిస్తున్నారని చెబుతున్నారు. పార్టీపై కేటీఆర్ పూర్తి పట్టు సాధించేలా కేసీఆర్ దారులు చూపుతున్నారని అంటున్నారు. అందుకే రాజకీయంగా కీలక అంశాలపై కూడా ఆయన మాట్లాడటం లేదంటున్నారు. ఇటీవల బీఆర్ఎస్ రాజకీయంగా చాలా ప్రాధాన్యతాంశంగా తీసుకున్న 'బనకచర్ల'పై కూడా అధినేత మాట్లాడకపోవడాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు.సహజంగా ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరుకున పెట్టేందుకు, ప్రజల్లో తెలంగాణ భావోద్వేగాన్ని తట్టి లేపెందుకు బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా ఆంధ్రాతో ముడిపడిన అంశాన్ని ఎత్తుకుంటుంది. అలాంటి అంశాన్ని హైలెట్ చేయడానికి కేసీఆర్ మీడియా ముందుకు వస్తారు. ఆయన చెబితేనే తెలంగాణ సమాజంలోకి విషయం చొచ్చుకువెళుతుందన్న విశ్లేషణలు ఉన్నాయి. కానీ, బనకచర్ల విషయంలో ఎక్కడా కేసీఆర్ మాట్లాడలేదు. కేటీఆర్ ను ముందు పెట్టి 'బనకచర్ల' డ్రామాను రక్తి కట్టించారు.ప్రభుత్వం కూడా 'బనకచర్ల'పై బీఆర్ఎస్ దాడితో ఆత్మరక్షణలో పడినట్లు కనిపించిందని అంటున్నారు. ఇదంతా కేసీఆర్ వ్యూహంగా చెబుతున్నారు. తెలంగాణకు బీఆర్ఎస్ పార్టీకి భావినేతగా కేటీఆర్ ను హైలెట్ చేయడానికే ఆయన వెనక్కి తగ్గారంటున్నారు. నిజానికి ఎన్నికల్లో పార్టీ ఓడిన నుంచి కేసీఆర్ ఎక్కువగా మౌనాన్ని పాటిస్తున్నారు. ఉద్యమ సమయంలో మాట్లాడినట్లు ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యమంత్రి అయ్యాక అడపాదడపా మీడియాతో మాట్లాడిన కేసీఆర్, ఇప్పుడు ఎక్కువగా తన కుమారుడు కేటీఆర్ తోనే మాట్లాడిస్తున్నారు.2023లో ముఖ్యమంత్రి పీఠం నుంచి దిగిపోయిన తర్వాత ఎర్రవల్లి ఫాం హౌజుకు వెళ్లిన కేసీఆర్.. ఒకటి రెండు సార్లు మాత్రమే రాజకీయ కార్యకలాపాలను నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేల సమావేశం నిర్వహణకు బీఆర్ఎస్ భవన్ కు రెండుసార్లు వచ్చిన కేసీఆర్, ఏప్రిల్ లో బీఆర్ఎస్ 25 ఏళ్ల సంబురాలకు మరోసారి వరంగల్ వచ్చారు. అంతేగాని రాజకీయంగా ఆయన ఎక్కడా కనిపించడం లేదు. చివరికి అసెంబ్లీకి కూడా మార్చిలో ఒక రోజు వచ్చి వెళ్లిపోయారు. కానీ, ప్రతి రోజు కేటీఆర్ ద్వారానే బీఆర్ఎస్ ప్రకటనలు ఇప్పిస్తున్నారు. పార్టీకి సర్వం కేటీఆర్ అన్న భావన వ్యాప్తి కలిగేలా అడుగులు వేస్తున్నారని అంటున్నారు. ఇది గమనించే పార్టీలో తన పాత్రపై క్లారిటీ కోసం కవిత ఆరాటపడుతున్నారని అంటున్నారు. అయితే పార్టీకి ఎవరో ఒకరే సుప్రీం కమాండర్గా ఉంటారని అంటున్నారు. కేసీఆర్ కూడా కేటీఆర్కు లైన్ క్లియర్ చేసేందుకు తనతోపాటు మిగిలిన వారిని సైతం వెనక్కి తగ్గిస్తున్నారని చెబుతున్నారు.

# భార్యలు చనిపోయిన భర్తలకు పెన్షన్... కార్యకర్త కోరికకు ఎమ్మెల్యే షాకింగ్ రిప్లై!



**హైదరాబాద్ పెన్ పవర్:** నాయకుల వల్ల ప్రజలు చెడిపోతున్నారా.. ప్రజల వల్ల నాయకులు చెడిపోతున్నారా అని అంటే... కోడి ముందా, గుడ్డు ముందా అనే ప్రశ్న గుర్తుకు వస్తుందని అంటారు. ఈ క్రమంలో.. ఎన్నికల్లో నాయకులు ఇచ్చే హామీలకు పోటీగా అధికారంలో ఉన్న నేతలకు తగ్గట్లుగా ప్రజల కోరికలూ ఉంటున్నాయని అంటున్నారు. ఈ క్రమంలో తాజాగా ఓ కార్యకర్త ఎమ్మెల్యేని కోరిన కోరిక వైరల్ గా మారింది.అవును... వాస్తవానికి ఎమ్మెల్యే ఎదురైతే చాలా మంది రేషన్ కార్డుల గురించో, విద్యుత్, నీటి సమస్యల గురించో ప్రస్థావిస్తుంటారు.. రోడ్ల సమస్యలను ప్రధానంగా ప్రస్థావిస్తుంటారు. అయితే ఓ టీడీపీ కార్యకర్త రొటీన్ కి భిన్నంగా కోరారు. ఇందులో భాగంగా.. భర్త చనిపోయిన భార్యలకు పెన్షన్ ఇస్తున్నట్లే... భార్య చనిపోయిన భర్తలకు కూడా పెన్షన్ ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరాడు. అదొకెత్తైతె.. ఎమ్మెల్యే ఇచ్చిన రిప్లై మరొకెత్తన్నట్లుగా మారింది.
వివరాల్లోకి వెళ్తే... అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం పుట్లూరు మండలం తక్కలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో.. ఓ టీడీపీ కార్యకర్త స్పందిస్తూ... భర్త చనిపోయిన భార్యలకు పెన్షన్ ఇస్తున్నట్లే.. భార్య చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇప్పించాలని విన్నవించాడు. దీంతో.. కొంతమంది నవ్వగా, మరికొంతమంది ఆశ్చర్యపోయారు!
ఈ ప్రశ్నకు ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందిస్తూ... ఆ కార్యకర్త కోరికను ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. భార్య చనిపోయిన భర్తలకు పెన్షన్ ఇవ్వాలన్న అంశంపై ముఖ్యమంత్రిని కోరతానని చెప్పారు. దీంతో.. అది నిజమో, వ్యంగ్యమో తెలియకో ఏమో కానీ... అక్కడున్న అందరూ కడుపుబ్బా నవ్వుకున్నారు! ఈ విషయం నెట్టింట చర్చనీయాంశంగా మారింది.
ఈ సందర్భంగా... రోజు రోజుకీ సామాజిక పెన్షన్లు, సంక్షేమ కార్యక్రమాలకు అర్థం మారిపోతుందనే చర్చ నెట్టింట మొదలైంది.

# మనిషా..పశువా..? 'ఈటెల' మాటల దాడి.. పార్టీలోని ఆ ప్రత్యర్థి మీదేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ బీజేపీలో మళ్లీ రగడ... ఉమ్మడి కరీంనగర్ రాజకీయాలు వీధికెక్కుతున్నాయి.. హుజూరాబాద్ నియోజకవర్గం గురించి శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ గానా? అన్నట్లు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ శనివారం స్పందించారు. అసలు ఇంతకూ ఏం జరుగుతున్నదంటే? ఈటల రాజేందర్ బీఆర్ఎస్ తరఫున ఉమ్మడి కరీంనగర్ లోని హుజూరాబాద్ నియోజకవర్గానికి 2024 నుంచి 2023 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. 2021లో బీజేపీలోకి వచ్చారు. ఉప ఎన్నికల్లో గెలుపొందినా, 2023లో ఓడిపోయారు. 2024 ఎంపీ ఎన్నికల్లో హుజూరాబాద్ నుంచి గెలిచారు. కాగా, లోక్ సభ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు. అయితే, కరీంనగర్ ఎంపీగా పోటీచేసిన బండి సంజయ్ కు ఆ లోక్ సభ నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్ లో మెజారిటీ రాకుండా చేశారనే ఆరోపణలు ఉన్నాయి. హుజూరాబాద్ లో తనకు వ్యతిరేకంగా కొందరు పనిచేశారని ఆయన వ్యాఖ్యానించడం దుమారం రేపాయి. దీనికితోడు ఈటల, సంజయ్ ఇద్దరూ బీజేపీ రాష్ట్ర చీఫ్ పదవికి పోటీ పడడం విభేదాలు మరింత ముదిరాయి.
శుక్రవారం ఈటలను శామీర్ పేట (ఆయన నివాసం ఉండే ప్రాంతం) కుట్రదారుగా పేర్కొంటూ ప్రత్యర్థి వర్గం విమర్శలు చేసింది. సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం చేశారు. ఆయన ప్రధాన అనుచరుడు, హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బీజేపీకి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో శనివారం ఈటల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. శామీర్ పేటలోని తన ఇంట్లో నిర్వహించిన ఈ సమావేశానికి హుజూరాబాద్ నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. బీజేపీలో స్థానిక నేతలు ఇబ్బంది పెడుతున్నారని, పదవులు ఇవ్వడం లేదని ఈటల పరిశీలనకు తీసుకెళ్లారు.
కార్యకర్తలను ఉద్దేశించి ఈటల మాట్లాడుతూ.. పరోక్షంగా ప్రత్యర్థిపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వీరులతో, ధీరులతో కొట్లాడతాం అని, కుట్రదారులు, ద్రోహులతో కాదని పేర్కొన్నారు. కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకోం అని అన్నారు. 'కొడకా ఖబడ్దార్..!.. హుజూరాబాద్ గడ్డ మీద, ప్రతి ఊర్లో మనమే ఉంటాం. వార్డు సభ్యులుగా సర్పంచులుగా అన్నిచోట్లా మనమే" అని అన్నారు. తనపై కుట్రదారు విమర్శలను ఉద్దేశిస్తూ.. "వాడు సైకోనా శాడిస్టా మనిషా పశువా..."? అంటూ నిప్పులు చెరిగారు. "నువ్వు ఏ పార్టీలో ఉన్నవో.. వెనుకెవదున్నది ఎవడో..!" అని వ్యాఖ్యానించారు. ఈటల వ్యాఖ్యల్లో నేరుగా ఎవరినీ ప్రస్తావించకున్నా.. ఎవరిని ఉద్దేశించినవో తెలుస్తోందని అంటున్నారు.

# దావూద్ తో కలిపి ఏడుగురు.. పాక్ రక్షణలోని భారత్ మోస్ట్ వాంటెడ్స్ వీరే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచంలో ఉగ్ర్వాదాన్ని ప్రోత్సహిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తూ, వారిని తమ అనధికారిక సైన్యంగా చూసే దేశం పాకిస్థాన్ అనే సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలోనే అటు ప్రపంచానికి, ఇటు భారత్ కు మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదులైన ఏడుగురు ఉగ్రవాదులు ఆ దేశంలోనే తలదాచుకుంటున్నారు. వారిని పాక్ కంటికి రెప్పలా కాపాడుతోందని చెబుతారు. వారెవరో ఇప్పుడు చూద్దామ్..!
అవును... భారత్ తో పాటు ప్రపంచవ్యాప్తంగా పలు ఘోరాలకు పాల్పడి, వందల మంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన వారు.. ఎక్కడో అడవుల్లోనో, ప్రపంచానికి కనిపించని శిథిలాల్లోనో, గుహల్లోనో తలదాచుకుంటారని అనుకుంటే పొరపాటే. వారిని సొంత పౌరులుగా ఆశ్రయం కల్పిస్తూ, రక్షణ కల్పిస్తూ రక్షిస్తుంది పాకిస్థాన్. పైకి మాత్రం... తాము కూడా ఉగ్రవాద బాధితులమే అని చెప్పుకుంటుంది.

**హాఫీజ్ సయీద్:**
యునైటెడ్ స్టేట్స్ నావల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ కార్యాలయం ప్రకారం.. హాఫీజ్ సయీద్ 1990ల ప్రారంభంలో పాకిస్తాన్ కు చెందిన ఇస్లామిక్ ఛాందసవాద మిషనరీ గ్రూపు అయిన మర్కజ్ ఉద్ దవా–వాల్ ఇర్షాద్ సైనిక విభాగంగా స్థాపించిన లష్కర్ తోయిబా ఉగ్రవాద సంస్థకు అధిపతి. ఈ ఉగ్రసంస్థ భారతదేశంపై జరిపిన దాడులు ఎన్నో ఉన్నాయి!
ఇందులో ప్రధానంగా 2006లో ముంబైలో జరిపిన 26/11 ఘోరం ఒకటి. ఈ ఘటనలో సుమారు 360 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు! అంతకంటే ముందు.. 2000 సంవత్సరంలో ఢిల్లీలోని ఎర్రకోటపై లష్కర్ ఉగ్రవాదులు దాడి చేశారు. దీంతో.. ఈ దాడుల వెనకున్న హాఫీజ్ ను అమెరికా, ఐక్యరాజ్యసమితి ఉగ్రవాదిగా ప్రకటించాయి.
ఈ నేపథ్యంలో అతని తలపై %వి%10 మిలియన్ల రివార్డు ఉంది. అయినప్పటికీ ఆ ఉగ్రవాది ఎక్కడో చీకట్లో, ప్రపంచానికి తెలియని ప్రదేశంలో దాక్కొన్నాడంటే పొరపాటే! అతడు సాయుధ రక్షణలో లాహోర్ లో హాయిగా నివసిస్తున్నాడు. ఇలాంటి బ్యాచ్ ఇంకా పాక్ లో చాలా మందే ఉన్నారు.

**మసూద్ అజార్:**
హాఫీజ్ అనంతరం పాకిస్తాన్ లో స్థిరపడి, ఆదేశ సైన్యం రక్షణలో ఉన్న జైష్–ఎ–మొహమ్మద్ ఉగ్రవాద సంస్థ అధినేత మసూద్ అజార్ ఉన్నాడు. పుల్వామా, ఉరి ఉగ్రవాద దాడులకు సూత్రధారి అయిన అజార్ ను 2019లో ఐక్యరాజ్యసమితి 'గ్లోబల్ టెర్రరిస్ట్'గా ప్రకటించింది. ఆ దాడుల్లో సుమారు 59 మంది సైనికులు మరణించగా.. పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడ్డారు.ఈ క్రమంలో గత ఏడాది నవంబర్ లో అతడు పాకిస్తాన్ లోని పంజాబ్ ప్రావిన్స్ లో జరిగిన ఒక ఇస్లామిక్ సెమినరీలో ప్రసంగించాడు. ఈ సందర్భంగా... భారతదేశంపై మరిన్ని ఉగ్రవాద దాడులు చేస్తామని ప్రతిజ్ఞ చేశాడు. ఈ నేపథ్యంలో... అతన్ని వెంటనే అరెస్టు చేయాలని భారత ప్రభుత్వం డిమాండ్ చేసింది. కానీ.. అతడి ఆచూకీ గురించిన సమాచారం తమ వద్ద లేదని పాక్ బొంకింది!

**జకీర్ రెహ్మాన్ లఖ్వీ:**
వీరిద్దరి తర్వాత స్థానంలో జకీర్ రెహ్మాన్ లఖ్వీ ఉన్నాడు. అతడు ఒక ఇస్లామిక్ బోధకుడే కాకుండా లష్కరే తోయిబా లో సీనియర్ వ్యక్తి కూడా! 26/11 ముంబై దాడి వెనుక ఉన్న ప్రధాన సూత్రధారి ఇతడే అనే నివేదికలు ఉన్నాయి. ఇతడిని పాక్ గతంలో జైలులో పెట్టింది. అనంతరం అతి తక్కువ కాలంలోనే బెయిల్ పై విడుదలయ్యాడు.
ఇతడు 2020 నుండి ఇతర ఉగ్రవాదుల మాదిరిగానే పాక్ లో స్వేచ్ఛగా ఉన్నాడని చెబుతారు. ఈ క్రమంలో... పంజాబ్ ప్రావిన్స్, ఇస్లామాబాద్ లలో ఇతడి అడ్రస్ లు కూడా రికార్డులో ఉన్నాయని అంటారు. అతనికి పాక్ సైన్యంతో పాటు చైనా కూడా రక్షణ కల్పిస్తున్నాయని అంటారు. అతన్ని కీలక ఉగ్రవాదుల జాబితాలో చేర్చాలనే ఐరాస ప్రయత్నాన్ని బీజింగ్ అడ్డుకుంది!

**సయ్యద్ సలావుద్దీన్:**
ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు సయ్యద్ సలావుద్దీన్. ఇతడు హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థకు అధిపతి. కాగా.. కాశ్మీర్ లోయను భారత దళాలకు శ్మశానవాటికగా మారుస్తానని ఇతడు ప్రతిజ్ఞ చేశాడు. ఇతడు ఇప్పటికీ పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లో భారతదేశ వ్యతిరేక ర్యాలీలకు నాయకత్వం వహిస్తున్నట్లు చెబుతారు.

**దావూద్ ఇబ్రహీం:**
ఆ తర్వాత స్థానంలో దావూద్ ఇబ్రహీం ఉన్నాడు. అపఖ్యాతి పాలైన డి–కంపెనీ క్రైమ్ సిండికేట్ అధిపతి, హత్య, కిరాయికి హత్య, దోపిడీ, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి ఆరోపణలపై వాంటెడ్ గా ఉన్న దావూద్ ఇబ్రహీం... ఇప్పటికే కరాచీలో ఫ్యామిలీతోపాటు క్షేమంగా ఉన్నట్లు చెబుతారు. పాక్ మాత్రం తమకు తెలియదు అని అంటుంటుంది!
దశాబ్దం క్రితం ముంబైలో జరిగిన బాంబు దాడుల్లో అతని పాత్రకు గాను 2003లో భారతదేశం, అమెరికా అతన్ని 'గ్లోబల్ టెర్రరిస్ట్'గా ప్రకటించాయి. మరోవైపు అమెరికా ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్.బీ.ఐ) 'మోస్ట్ వాంటెడ్' జాబితాలో కూడా ఉన్నాడు. అతని తలపై %వి%25 మిలియన్ల రివార్డ్ ఉంది.

**భత్కల్ బ్యాచ్:**
ఈ ఐదుగురితోపాటు భారతదేశంలో స్లీపర్ సెల్స్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పే ఇండియన్ ముజాహిదీన్ ను స్థాపించిన బాంబర్ ఇక్బాల్ భత్కల్.. ఆ గ్రూపును సహ వ్యవస్థాపకుడు, దానికి ఫైనాన్షియర్ గా వ్యవహరిస్తున్న అతని సోదరుడు రియాజ్ భత్కల్ ఇద్దరూ కూడా కరాచీలోనే నివసిస్తున్నారు. భారత్ పై దాడి చేయడానికి వీరంతా పాక్ ను లాంచ్ ప్యాడ్ గా ఉపయోగిస్తున్నారు.
కాగా.. పహల్గాం ఉగ్రదాడికి బాధ్యత వహించిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటిస్తూ.. ఇది పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ముసుగు సంస్థ అని అమెరికా పేర్కొన్న సంగతి తెలిసిందే. దీనిపై స్పందించిన పాక్.. పహల్గాం దాడికి, లష్కరే తయిబా కు ఎలాంటి సంబంధం లేదని.. సదరు ఉగ్రసంస్థ నెట్ వర్క్ ను తాము ఇప్పటికే ధ్వంసం చేసినట్లు పేర్కొంది.
ఈ నేపథ్యంలో... పాకిస్థాన్ రక్షణలో ఉన్న మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదుల జాబితా మరోసారి చర్చకు వచ్చింది. ఇంతమందికి రక్షణ కల్పిస్తున్న పాకిస్థాన్.. టీఆర్ఎఫ్ విషయంలో అమెరికా ప్రకటనపై తీవ్రంగా స్పందించడంలో పెద్ద విచిత్రం లేదని అంటున్నారు. ఇదే సమయంలో ఆ ఏడుగురు మోస్ట్ వాంటెడ్స్ పైనా పాక్ ఓ ప్రకటన చేస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.

## ఆ ఒక్కడు ఉండుంటే.. లార్డ్స్ టెస్ట్ ఇండియా ఈజీగా గెలిచేది: ఇంగ్లాండ్ మాజీ బౌలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** బ్రిటన్: ఐదు మ్యాచుల సిరీస్?లో భాగంగా ప్రతిష్టాత్మక లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టులో టీమిండియా ఓటమి పాలైన సంగతి తెలిసిందే. మ్యాచ్ మొత్తం ఆధిపత్యం చెలాయించిన టీమిండియా 22 పరుగుల స్వల్ప తేడాతో మ్యాచును కోల్పోయింది. ఈ క్రమంలో లార్డ్స్ టెస్టులో టీమిండియా ఓటమిపై ఇంగ్లాండ్ మాజీ ఫాస్ట్ బౌలర్ స్టీవ్ హార్మిసన్ హాట్ కామెంట్స్ చేశాడు. లార్డ్స్‌లో జరిగిన మూడో టెస్టులో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఆడి ఉంటే.. భారత్ సులభంగా మ్యాచ్ గెలిచేదన్నాడు.

సిరీస్‌లో ఇప్పటి వరకు జరిగిన మ్యాడు టెస్టుల్లో టీమిండియానే ఆధిపత్యం చెలాయించినప్పటికీ.. ఇంగ్లాండ్ రెండు మ్యాచుల్లో విజయం సాధించిందని.. ఈ లోపంపై భారత్ దృష్టి పెట్టాలని సూచించాడు. సిరీస్?లో టీమిండియానే ఎక్కువ సెంచరీలు, వికెట్లు తీసింది. కానీ చివరకు మ్యాచ్ ఎలా గెలవాలనే వ్యూహం ఇంగ్లాండ్?కు బాగా తెలుసన్నారు.ఇంగ్లాండ్ మాదిరిగా ఒక సెషన్?లో ఆట గమనాన్ని మార్చే దారి భారత్ వెతకాలన్నారు. టీమిండియా తనను తాను నమ్మడం ప్రారంభించాలని సూచించాడు. నాల్గో ఇన్నింగ్స్ ఛేజింగ్?లో విరాట్ కోహ్లీ లాంటి వారు సులభంగా టార్గెట్ పూర్తి చేస్తారని.. లార్డ్స్ టెస్టుల్లో కోహ్లీ ఆడి ఉంటే భారత్ సునాయసంగా విజయం సాధించేదన్నాడు స్టీవ్ హార్మిసన్.

ఇక ఐదు మ్యాచుల సిరీస్?లో భారత్ 1–2 తేడాతో వెనుకబడి ఉంది. తొలి టెస్టులో అతిథ్య ఇంగ్లాండ్ గెలవగా.. రెండో టెస్టులో టీమిండియా విజయం సాధించి తొలి ఓటమికి రివేంజ్ తీర్చుకుంది. లార్డ్స్?లో జరిగిన మూడో టెస్టులో విజయంతో కంబ్యాక్ ఇచ్చిన ఇంగ్లాండ్ 1–2 తేడాతో సిరీస్?లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 2025, జూలై 23న మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గో టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని భారత్.. మాంచెస్టర్?లో విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ ఉవ్విళ్లురుతున్నాయి.

# బుమ్రా ఏం తోపు కాదు.. అతనొక్కడే జట్టును గెలిపించలేడు: గ్రెగ్ చాపెల్

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతోన్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?లో ప్రతి మ్యాచుకు ముందు టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మ్యాచ్ ఆడతాడా లేదా అనే దానిపై ఉత్కంఠ నెలకొంటుంది. వర్క్ లోడ్ కారణంగా సిరీస్?లోని ఏవైనా మూడు మ్యాచులు మాత్రమే బుమ్రా ఆడతాడని సిరీస్?కు ముందే బీసీసీఐ చెప్పడమే ఇందుకు కారణం. టీమిండియా అతిగా బుమ్రా మీద ఆధార పడటంతో కొందరు విమర్శలు చేస్తున్నారు. సరిగ్గా ఇదే అంశాన్ని టార్గెట్ చేశారు ఆస్ట్రేలియా మాజీ దిగ్గజ ప్లేయర్ గ్రెగ్ చాపెల్. ఓ స్పోర్ట్స్ ఛానెల్?తో చాపెల్ మాట్లాడుతూ.. టీమిండియా బుమ్రాపై అతిగా ఆధారపడటాన్ని తప్పుబట్టారు. ఇకనైనా టీమిండియా బుమ్రాపై అతిగా ఆధార పడటం మానేయాలని చురకలంటించారు. క్రికెట్ అనేది ఒక టీమ్ గేమ్ అని.. ఒక్కడి వల్లే ఎప్పుడు జట్టు గెలవదని.. టీమ్?లోని సభ్యులంతా సమిష్టిగా రాణించినప్పుడే విజయం దక్కుతుందన్నారు చాపెల్. బుమ్రా లేకుండానే ఇటీవల భారత్ చాలా టెస్టులు గెలిచిందని గుర్తు చేశారు. ఆటలో ఎప్పుడైనా వ్యక్తిగత ప్రతిభ ముఖ్యం కాదని.. సమిష్టి ప్రదర్శన ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసినప్పుడే జట్లు గెలుస్తాయన్నారు. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతోన్న ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్?లో లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్ట్, లార్డ్స్?లో జరిగిన మూడో టెస్టులో బుమ్రా ఆడాడు. అనూహ్యాంగా ఈ రెండు టెస్టుల్లో భారత్ ఓటమి పాలైంది. బుమ్రా ఆడని రెండో టెస్టులో మాత్రం టీమిండియా విజయం సాధించింది. ఈ పాయింట్?నే టార్గెట్ చేస్తూ చాపెల్? పై విధంగా కామెంట్స్ చేశారు. ఓవరాల్?గా కూడా బుమ్రా ఆడని టెస్టులలో భారత్ 70 శాతం గెలవగా.. అతడు జట్టులో ఉన్న మ్యాచుల్లో 40 శాతం మాత్రమే విజయం సాధించిందని రికార్డులు చెబుతున్నాయి.

ఇక, ఐదు మ్యాచుల సిరీస్?లో భారత్ 1–2 తేడాతో వెనుకబడి ఉంది. తొలి టెస్టులో అతిథ్య ఇంగ్లాండ్ గెలవగా.. రెండో టెస్టులో టీమిండియా విజయం సాధించి తొలి ఓటమికి రివేంజ్ తీర్చుకుంది. లార్డ్స్?లో జరిగిన మూడో టెస్టులో విజయంతో కంబ్యాక్ ఇచ్చిన ఇంగ్లాండ్ 1–2 తేడాతో సిరీస్?లో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 2025, జూలై 23న మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో నాల్గో టెస్ట్ జరగనుంది. ఈ మ్యాచులో ఎలాగైనా గెలిచి సిరీస్ సమం చేయాలని భారత్.. మాంచెస్టర్?లో విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్ కైవసం చేసుకోవాలని ఇంగ్లాండ్ జట్లు ఉవ్విళ్లురుతున్నాయి.




## కెప్టెన్‌గా గిల్ ఫెయిల్ అవడం వల్లే... లార్డ్స్ టెస్ట్ ఓటమి.. మాంచెస్టర్ టెస్ట్ గిల్ కి అసలు పరీక్ష.. : చాపెల్ కామెంట్స్..



**హైదరాబాద్ పెన్ పవర్:** టీంఇండియా కెప్టెన్ శుబ్మన్ గిల్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు ఆస్ట్రేలియా మాజీ బ్యాట్స్ మెన్ గ్రెగ్ చాపెల్. లార్డ్స్ టెస్ట్ ల టీంఇండియా ఓటమికి గిల్ పేలవమైన కెప్టెన్సీ కారణమని అన్నారు. జడేజా లాంటి బ్యాట్స్ మెన్ ని టెయిల్ఎండ్ లో పంపుతున్నప్పుడు మ్యాచ్ గెలవడమే లక్ష్యంగా ఆడాలని గిల్ నేరుగా చెప్పుండాల్సిందని అన్నారు చాపెల్. లార్డ్స్ టెస్ట్ లాంటి సందర్భంలో జడేజా లాంటి బ్యాట్స్ మెన్ ఒక్కడే మిగిలి ఉన్నప్పుడు సింగిల్స్ కి వెళ్లడం సరైన ఛాయస్ కాదని.. వీలైనన్ని బాల్స్ ని బౌండరీకి చేర్చి టీం గెలిపించేలా ఆడాలని అన్నారు చాపెల్.ఇక జులై 23న మాంచెస్టర్ లో ప్రారంభమయ్యే నాలుగో టెస్ట్ గిల్ కి అసలైన పరీక్ష అని అన్నారు చాపెల్. ఐదు మ్యాచ్ ల సిరీస్ ను హీడింగ్లో 5 వికెట్ల తేడా ఓటమితో ఆరంభించిన ఇండియా.. ఆ తర్వాత ఎడ్జ్ బాస్టన్ లో 336 పరుగుల ఘనవిజయంతో పుంజుకున్నప్పటికీ లార్డ్స్ టెస్ట్ ఓటమితో మళ్ళీ వెనకబడింది టీం ఇండియా. ఇక 23న జరిగే మాంచెస్టర్ టెస్ట్ లో ఇండియా ఓడినా లేక డ్రాతో సరిపెట్టుకున్నా... ఇంగ్లాండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచే ఛాన్స్ కోల్పోతుంది ఇండియా.మాంచెస్టర్ టెస్ట్ గిల్ కి బ్యాట్స్ మెన్ గానే కాకుండా కెప్టెన్ గా కూడా పెద్ద పరీక్ష అని చెప్పాలి. జాక్ క్రాలీపై శుభ్‌మన్ గిల్ స్లెడ్జింగ్ చేయడంపై కూడా కామెంట్స్ చేశారు చాపెల్, గిల్ మంచి కమ్యూనికేటర్ గా ఎదగటంపై దృష్టి పెట్టాలని... గ్రౌండ్ లోకి దిగిన ప్రతిసారి రన్స్ సాధించడం సాధ్యం కాదని అన్నారు చాపెల్.

# డ్రాగన్ బ్యూటీ.. అగ్గిరాజేసే అందం..!

ఒక్క సినిమా హిట్టు పడితే చాలు సినీ పరిశ్రమలో తమ ఫేట్ మారిపోతుంది. అప్పటిదాకా సినిమాలు చేసినా కూడా ఒక్క హిట్ సినిమా వల్ల డజన్ల కొద్దీ ఛాన్స్ లు వస్తుంటాయి. ప్రస్తుతం ఇలాంటి ఫేజ్ లోనే ఉంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి ఇప్పటికే సినిమాలు చేస్తున్నా కూడా అమ్మడు అంతగా పాపులర్ అవ్వలేదు. తెలుగులో ఆల్రెడీ శ్రీవిష్ణుతో అల్లూరి సినిమా చేసింది కయదు లోహర్.ఆ టైంలో అమ్మడిని అసలు ఎవరు పట్టించుకోలేదు. కానీ ప్రదీప్ రంగనాథ్ డ్రాగన్ సినిమా రిలీజైన దగ్గర నుంచి కయదు కనిపిస్తే చాలు హడావిడి చేస్తున్నారు. కయదుకి వచ్చిన ఈ క్రేజ్ ఆమెకు వరుస అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయి.



నేహా మాలిక్ మొనాకో మ్యాజిక్: ఓషన్ బ్లూస్

డ్రాగన్ సినిమాలో కయదు గ్లామర్ షో కుర్రాళ్లని ఎట్రాక్ట్ చేసింది. కయదు తెలుగులో కూడా మంచి క్రేజ్ సంపాదించింది.ప్రస్తుతం అమ్మడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో నటిస్తుంది. రవితేజ అనార్కలిలో కూడా ఉందని టాక్. ఐతే ఎలాగు సినిమా ఆఫర్లతో సూపర్ జోష్ లో ఉన్న కయదు అది చాలదు అన్నట్టుగా తన సోషల్ మీడియా ఫోటో షూట్స్ తో కూడా అదరగొట్టేస్తుంది. అమ్మడి ఫోటో షూట్స్ ఇలా షేర్ చేస్తే అలా వైరల్ అవుతున్నాయి.లేటెస్ట్ గా కయదు లోహర్ చంకీల డ్రెస్ లో తళతళ మెరుస్తుం ది. ఈ ఫోటో షూట్స్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా యి. అగ్గి రాజేస్తున్న అందం.. గుండెల్ని గుచ్చేసే చూపులతో కయదు హృదయాలను మెలిపె ట్టేస్తుం దని చెప్పొచ్చు. డ్రాగన్ ఒక్క హిట్ తోనే అమ్మడు ఈ రేంజ్ పాపులారిటీ సంపాధించగా ఇక నెక్స్ట్ అమ్మడి ఖాతాలో మరో హిట్ పడితే మాత్రం ఇక తిరుగు లేని క్రేజ్ తెచ్చుకునేలా ఉంది. తెలుగులో మాత్రం కయదుకి మంచి బజ్ ఏర్పడింది. విశ్వక్ సేన్ తో ఫంకీ సినిమాలో ఆమె స్పెషల్ ఎట్రాక్షన్ అవుతుందని చెప్పొచ్చు. అనుదీప్ డైరెక్షన్ లో వస్తున్న ఫంకీతో కయదు టాలీవుడ్ కి మరోసారి రీ ఎంట్రీ ఇస్తుంది.తనకు వచ్చిన ఈ క్రేజ్ ని ఎంజాయ్ చేస్తున్న కయదు రెగ్యులర్ ఫోటో షూట్స్ తో ఫాలోవర్స్ ని ఎంటర్టైన్ చేస్తుంది. కయదు గ్లామర్ షోకి సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. చూస్తుంటే అమ్మడు సౌత్ లో టాప్ రేంజ్ కి వెళ్లేలా ఉందని చెప్పొచ్చు.





పాలక్ తివారీ బీచ్ డే లుక్‌ను అభిమానులు తగినంతగా పొందలేరు

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com